జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 17 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 193 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృథా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## బెట్టింగ్ యాప్స్ కేసు విచారణ..

**సోనూసూద్ సహా ఇద్దరు క్రికెటర్లకు ఈడీ సమన్లు**

న్యూఢిల్లీ,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 22న మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూసూద్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీల్లో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ ఉతప్పను ప్రశ్నించనుంది. ఈ కేసులో

మిగతా1 2లో..

## విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

**200కోట్ల ఆస్తులు, 2కోట్ల నగదు పట్టివేత గుర్తింపు**

హైదరాబాద్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇల్లు, ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ (ఆఈఇ)

మిగతా 2లో..



## ప్రిజన్ డ్యూటీమీట్ విజేతలకు సీఎం అభినందనలు

హైదరాబాద్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): 7వ ఆలిండియా ప్రిజన్ డ్యూటీ మీట్‌లో వివిధ పోటీలలో పతకాలు సాధించిన వారిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో జరిగిన పోటీలలో 133 పతకాల్లో 28 సాధించారు. ఇందులో 21 బంగారు, 4 రజతం, 3 కాంస్యంపతకాలను తెలంగాణ కైవసం చేసుకున్నది. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రా, ఐజీ మురళి బాబు, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, ఎస్పీలు శివ కుమార్ గౌడ్, కళాసాగర్, డ్యూటీ- మీట్ పోటీ విజేతలు పాల్గొన్నారు.

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

### మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి

### సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

### రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి



హైదరాబాద్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్,

మిగతా 2లో..

# జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి



### ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి

### ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన

హైదరాబాద్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి

మిగతా 2లో..

## నేడు ప్రజాపాలన దినోత్సవం

**పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సీఎం**

హైదరాబాద్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జ్ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్‌లో,

మిగతా 12లో..

## పలువురు ఐఏఎస్‌ల బదిలీలు

### ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియామకం



హైదరాబాద్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): తెలంగాణలో నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఆయన రెండేళ్ల పాటు- పదవిలో కొనసాగనున్నారు. ఎన్వీఎస్ రెడ్డిని హెచ్‌ఎంఆర్‌ఎండీ బాధ్యతల నుంచి రిలీవ్ చేసిన ప్రభుత్వం.. మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌గా శృతి ఓజా, ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, హెచ్‌ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీవాత్సవకు అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం.రాజారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్ నియమితులయ్యారు.

## రైతు పథకాలను ఒకే గొడుకు కిందకు తేవాలి

**తెలంగాణ రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం**

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రుల సమావేశంలో తుమ్మల**

న్యూఢిల్లీ,సెప్టెంబరు16(ప్రజాజ్యోతి): రైతులందరికీ ఉపయోగపడే విధంగా పథకాలన్నిటిని ఒకే గొడుగు కిందకు తీసుకు రావాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. దేశ రైతాంగానికి ఉపయోగపడే పాలసీలను రూపొందించే కార్యక్రమం ఏర్పాటు- చేసినందుకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు. మంగళవారం నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అగ్రికల్చర్ రబీ క్యాంపెయిన్ - 2025ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో పలు రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు, వ్యవసాయ శాఖ నిపుణులతో నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతును ఏ రకంగా కాపాడాలి, రైతు ఆదాయాన్ని ఏ రకంగా పెంచాలి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కొన్ని అంశాలపై ప్రస్తావించడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

మిగతా 12లో..

# బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

### కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి

### కేంద్రమంత్రులను కోరిన మంత్రి తుమ్మల

న్యూఢిల్లీ,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): బయ్యారం ఉక్కును వినియోగించి తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామితో తుమ్మల మంగళవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి ఈ సమావేశంలో మాట్లాడారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మినరల్‌ను ఏ విధంగా ఉపయోగించుకుంటారో కేందప్రభుత్వం

మిగతా 12లో..



## 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

**కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు తుమ్మల వినతి**

న్యూఢిల్లీ,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌ను కోరామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఎరువుల విషయంలో రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. అధికంగా దిగుమతులపై ఆధారపడినందున ఇబ్బందులు వస్తున్నాయి. రైతులను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి. 1968లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది.

మిగతా 12లో..

## పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

**గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు**

**వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు**

**మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన**

హైదరాబాద్, సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే కోట్లు పెట్టి

మిగతా 12లో..

## మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు

**20మందికి నియామక పత్రాలు అందచేత**

హైదరాబాద్, సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ- గార్డులుగా నియమిస్తూ మంత్రి

మిగతా 2లో..



# ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

### మెరుపు వరదలతో ఇళ్లు, రోడ్లు ధ్వంసం

డెహ్రాడూన్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. దెహ్రాదూన్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. సహస్త్రధారలో వరద ధాటికి పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద,ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు,దుకాణాలు, హోటళ్లు దెబ్బ తిన్నాయి. రహదారుల పైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు. తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. డెహ్రాడూన్ లో సహస్త్రధార ప్రాంతంలో వరదలు సంభవించి రోడ్లు కొట్టుకుపోయాయని రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన

మిగతా 12లో..

# సంపాదకీయం

## విమోచనంటేనే పాలకుల్లో వణుకు !

తెలంగాణ విమోచనోత్సవాల నిర్వహణలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎవరికివారు ఇష్టం వచ్చినట్లుగా జరుపుకుంటున్నారు. విమోచనోత్సవంతో లబ్ది పొందాలన్న భావనలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే దీనిపై బలంగా నిలబడ్డారు. అధికారికంగా విమోచనోత్సవం జరపాలని కోరుతున్నారు. అయినా అధికార పార్టీ కాంగ్రెస్ ఇందుకు సుముఖంగా లేదు. కేవలం ప్రజాపాలనతో విమోచన దినోత్సవాన్ని గట్టెక్కించాలని చూస్తోంది. కెసిఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు కేవలం సమైక్యతా దినోత్సవం పేరిట ముగించారు. ఇప్పుడు ప్రజాపాలనతో సాగిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, బిజెపిలు రకరకాలుగా దీనిని నిర్వహిస్తున్నారు. కేవలం ముస్లిం ఓటు బ్యాంక్ కోసం బిజెపి, కమ్యూనిస్టులు మినహా మిగతా పార్టీలు నానా గడ్డీ కరుస్తున్నాయనడానికి విమోచన దినోత్సవాన్ని ఉదాహరణగా తీసుకోవాలి. ఇకపోతే ఏదో రకంగా అటు కేంద్రం ఇటు రాష్ట్రం వేర్వేరుగా... వేర్వేరు పేర్లతో ఉత్సవాలను నిర్వహించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. నిజానికి ఇందులో సిగ్గు పడాల్సిన, భయపడాల్సిన పనిలేదు. నిజాం రాజరికం కనుమరుగు చేస్తూ భారత్‌లో విలీనమైన సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరుపుకోవడం నేటివరకు అధికారికం గా జరగలేదు. కేవలం మహారాష్ట్ర, కర్నాటకలో మాత్రమే ఈ ఉత్సవాలు జరిపేవారు. అనూహ్యంగా కేంద్రం విమోచనోత్సవాలు జరపాలని మూడేళ్ల క్రితం నిర్ణయిం తీసుకోవడంతో నాటి తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం కూడా దిగిరాక తప్పలేదు. ఈ యేడు యధావిధిగానే బిజెపి తనవంతుగా కార్యక్రమం చేపట్టింది. రాజ్‌నాథ్ సింగ్ ఈయేడు అతిథిగా వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనా దినోత్సవం పేరిట జండావందనం నిర్వహిస్తోంది. కానీ విమోచనోత్సవాలు అని నిర్వహించడం లేదు. కేంద్రం మాత్రం సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో విమోచనోత్సవాలకు శ్రీకారం చుట్టింది. దీంతో హైదరాబాద్ లో జరిగే ఉత్సవాల్లో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జెండా ఎగురేస్తారని అన్నారు. రాంజీ గోండు త్యాగానికి ప్రతిఫలం, తెలంగాణ విమోచన దినోత్సవంగా బిజెపి గుర్తు చేస్తోంది. ఒకే చెట్టుకు అత్యంత కిరాతకంగా వెయ్యి మంది తెలంగాణ ప్రజలను ఒకేసారి ఉరితీసిన నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి ఘాతుకంలో అమరవీరులైన మన పూర్వీకులకు నివాళులు అర్పించనుంది. ఆదివాసుల ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న నిజాం - రజాకార్లపై, బ్రిటిష్ సైన్యం పై గెరిల్లా యుద్ధం చేసిన మన రాంజీగోండు పోరాట స్ఫూర్తిని స్మరించుకుందాం అంటూ పిలుపునిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొందాం, తెలంగాణ చరిత్రను తరువాతి తరానికి అందిద్దాం. అన్న నినాదంతో బిజెపి ఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈయేడు కూడా పరేడ్ గ్రౌండ్‌లో విమోచనో త్సవాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. నిజానికి తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడారు. ఎందరో మహిళలు తమ మాన,ప్రాణాలను పోగట్టుకున్నారు. రజాకార్ల దాష్టీకానికి ఎందరో బలయ్యారు. సర్వస్వాన్ని త్యాగం చేసిన కొమురం భీం, రాంజీ గోండు, తుర్రేబాజ్ ఖాన్, షోయబుల్లాఖాన్, వందేమాతరం రామచంద్రరావు, నారాయ ణరావ్ పవార్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దాశరథి సోదరులు, కాళోజీ నారాయణరావు, పీవీ నరసింహారావు వంటి ఎందరో మహానుభావులను స్మరించుకునేందుకు ఇదొక సరైన సమయం. అలాగే ఎందరో పోరాట యోధులను గురించి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. త్యాగాలను తర్వాతి తరాలకు అందజేసేలా చరిత్రను అందుబాటులోకి తీసుకుని రావాలి. పాఠ్యాంశాలుగా ముద్రించాలి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోలేక పోవడానికి పూర్తిగా రాజకీయ దివాళాకోరుతనం తప్ప మరోటి కాదు. ఘనమైన తెలంగాణ చరిత్రను మరుగున పడేసే ప్రయత్నాలు సరికాదు. ఏటా విమోచనోత్సవంపై జోరుగా వాదప్రతివాదనలు, విమర్శలు సాగుతుండేవి. అయినా తెలంగాణలో కూడా విమోచనో త్సవాలకు మోక్షం దక్కలేదు. ఈ ఉత్సవాలు జరపాలంటేనే ఎందుకనో తెలంగాణ పాలకులు విముఖత చూపుతూ వచ్చారు. తెలంగాణకు ముందు విమోచనోత్సవాలకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తప్పమరోటి జరిగేది కాదు. భారతదేశం ఆంగ్లేయుల పాలన నుంచి ఆగస్టు 15, 1947న స్వతంత్ర మైనప్పటికీ నాటి హైదరాబాద్ సంస్థానం మాత్రం ఇంకా విముక్తి పొందలేదు. స్వేచ్ఛావాయువులు పీల్చేందుకు దాదాపు 13 నెలలు పట్టింది. ఉక్కు మనిషి, నాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేకమైన చొరవతీసుకుని హైదరాబాద్‌పై పోలీసు చర్యకు ఉపక్రమించడం ద్వారా హైదరాబాద్ సంస్థా నాన్ని భారత్‌లో విలీనం చేశారు. ఈ కారణంగా నిజాం అరాచక పాలననుంచి ప్రజలకు విమోచన లభించిం ది. నిజానికి రాజకార్ల దాష్టీకం అంతాఇంతా కాదు. దీనిని చరిత్రగతం చేయాల్సి ఉంది. దీనిని మరుగున పడేలా చేశారే తప్ప చరిత్రగా లిఖించలేదు. హైదరాబాద్ సంస్థానంలో అరాచకాన్ని సృష్టించిన ఖాసీం రజ్వీ, లక్షా 50వేల మంది రజాకార్ సైన్యాన్ని ఏర్పాటుచేసి గ్రామాల్లో విధ్వంసం, అరాచకం, దోపిడీ, హత్యాకాండ చేయడం, మహిళలపై అత్యాచారాలు, పురుషులను చంపడం వంటివన్నీ జరిగాయి. దీనిని తెలియచేయడం ఏదో మతానికి వ్యతిరేకం ఎలా అవుతుందో పాలకులు చెప్పాలి. బ్రిటిషర్లు, అంతుకు ముందున్న పాలకులు, దేశ విభజన సమయంలోనూ జరిగాయి. ఇవన్నీ తెలుసుకుంటేనే మన చరిత్ర సంపూర్ణం కాగలదు. చరిత్రను విస్మరించిన జాతి లేదా దేశం ముందడుగేయడం కష్టం. బైరాన్‌పల్లి, పరకాల ఘటనలను ఎలా మరచి పోగలం. బైరాన్‌పల్లి ఘటనకు ఇప్పటికీ అక్కడి బురుజులు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. వందల మందిని నిలబెట్టి రజాకార్లు పిట్టలను కాల్చినట్లు కాల్చారు. ఆ గ్రామాన్ని లూటీ చేసి తమ వికృతరూపాన్ని ప్రదర్శించారు. వరంగల్ జిల్లాలోని పరకాల ప్రజలు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని త్రివర్ణ పతాకాన్ని ఎగరేస్తే నిజాం, రజాకార్లు జీర్ణించుకోలేక హత్యాకాండకు పాల్పడిన చరిత్ర నేటి యువతకు తెలవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరికీ నిజాం పాలనలోని వాస్తవాలను తెలియజేస్తూ, వారి అరాచక పాలన నుంచి విమోచనం కోసం మన పెద్దలు చేసిన పోరాటాన్ని వివరించాలి. ఆనాటి పోరాటాలను స్మరిస్తూ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాల్సి ఉంది. తెలంగాణ విమోచన దినోత్సవం జరపాల్సిన అవసరం గురించి ప్రజలకు తెలియపరచాలి. తెలంగాణచరిత్ర దేశానికి మొత్తంగా తెలియాలి. ఇక్కడ జరిగిన పోరాటల గురించి తెలియాలి. ఏటా ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ పోరాటలను ప్రజల్లోకి తీసుకుని పోవాలి. అప్పుడే పోరాటవీరుల త్యాగాలకు గుర్తింపు దక్కుతుంది.

## రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

హైదరాబాద్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు. పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అన్నారు. పహల్గాం బాధిత కుటుంబాలు తీవ్రంగా వ్యతిరేకించినా ఏ మాత్రం పట్టించుకోకుండా కోట్లాది భారతీయులను మోదీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.

# జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

మొదటిపేజీ తరువాయి..

ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.





# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

మొదటిపేజీ తరువాయి..

పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



# సమాజంలో మహిళల పాత్ర కీలకమైనది

### మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి
### ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలి
### సవాళ్లు ఉన్నా..విధి నిర్వహణలో సమర్థంగా రాణింపు
### మహిళా ఉద్యోగుల సమస్యలపై 22న రౌండ్ టేబుల్ సమావేశం
### సచివాలయ ఉద్యోగుల సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ

హైదరాబాద్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని రాష్ట్ర మంత్రులు . సీతక్క, కొండా సురేఖ లు అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



సభ్యులుగా ఎన్నికైన మహిళ ఉద్యోగులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని, మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత, ఒకవైపు కుటుంబ బాధ్యతలు మరొకవైపు వృత్తి బాధ్యతలు.. రెండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. కుటుంబ బాధ్యతలు, వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు గురువుతున్నారని, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు- చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీని తేవడానికి పరిశీలిస్తున్నట్లు- మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు 67 లక్షల మంది మహిళలతో పని చేస్తున్నాయని వివిధ రంగాలలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఇటీ-వలనే మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించారని అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగుల కృషి కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సెక్రటేరియట్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగోను ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బతుకమ్మపై షార్ట్ ఫిల్మ్ పోటీలు

### పోస్టర్‌ను విడుదల చేసిన దిల్‌రాజు

హైదరాబాద్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): తెలంగాణలో బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని యువ సృజనశీలురకు పట్టం కట్టేందుకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పేరిట షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తోంది. మూడు నిమిషాలు, ఐదు నిమిషాల్లోపు నిడివి కలిగిన రెండు కేటగిరీల్లో షార్ట్ ఫిలిమ్స్‌కు పంపించాలని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుసూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమం మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలను పంపించాలని దిల్ రాజు సూచించారు. సెప్టెంబరు 30వ తేదీలోపు ఎంట్రీలను పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా అందిన ఎంట్రీలను నిపుణులతో కూడిన జ్యూరీ సభ్యులు వీక్షించి ఎంపిక చేస్తారని దిల్ రాజు తెలిపారు.

## విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

మొదటిపేజీ తరువాయి..

అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ ఆస్తులు భారీగా బయటపడ్డాయి. ఏసీబీ బృందాలు ఒకేసారి 18 చోట్ల సోదాలు నిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఇంకా అంబేద్కర్, ఆయన బినామీలు, బంధువులకు సంబంధించిన ఇళ్లలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు రూ. 200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు- ఏసీబీ గుర్తించింది. ప్రతి పనికి లంచం తీసుకునే అలవాటు అంబేద్కర్‌కు ఉన్నట్లు- ఆరోపణలున్నాయి. గచ్చిబౌలిలో ఉన్న అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్లో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రూ. 2 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, గచ్చిబౌలిలో ఒక ఖరీదైన భవనాన్ని కూడా గుర్తించారు. అంతేకాకుండా, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో అంబేద్కర్‌కు 10 ఎకరాల వ్యవసాయ భూమి, వెయ్యి గజాల్లో ఫామ్‌హౌస్ ఉన్నట్లు-గా అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో లభించిన వ్యవసాయ భూముల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు భాగం పంచుకున్నారనే దానిపై విచారణ కొనసాగుతోంది.

## బెట్టింగ్ యాప్స్ కేసు విచారణ..

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటివరకు ముగ్గురు మాజీ క్రికెటర్లకు సమన్లు అందాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవలే ఈడీ ప్రశ్నించింది. ఇదే కేసులో టీఎంసీ మాజీ ఎంపీ, నటి మిమి చక్రవర్తిని ఈడీ సోమవారం విచారించి ఆమె వాగ్మూలం నమోదు చేసింది. బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. నటి ఊర్వశీ రౌతేలా కూడా బెట్టింగ్ యాప్‌నకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమెకు కూడా నోటీసులు వెళ్లాయి. అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ- చేసినట్లు- దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు రూ.కోట్లు- దండుకొని పన్నులు ఎగవేసినట్లు- వెల్లడైంది. వెబ్‌సైట్ ప్రకారం గత 18 ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. స్పోర్ట్స్ ఈవెంట్లపై పందెం కాస్తే ఎక్కువ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. 70 భాషల్లో ఈ యాప్ ఉండటం గమనార్హం.

## మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు

మొదటిపేజీ తరువాయి..

అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. సెక్యూరిటీ- గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# నల్లగొండ ఫోక్సో కోర్టు సంచలన తీర్పు

### బాలికపై అత్యాచారం కేసులో కామంధుడికి 24 ఏళ్ల జైలు

నల్లగొండ,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పోక్సో, నిర్భయ, దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా వారిపై అఘాయిత్యాలు మాత్ర ఆగడం లేదు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కొందరు కామాంధులు రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు ఒడిగడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆడవారు ఒంటరిగా కనిపిస్తే చాలు అత్యాచారాలకు పాల్పడుతన్నారు. విచక్షణ మరచి దారుణాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్గొండ పోక్సో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. 2023 సంవత్సరం మార్చి నెలలో అన్నెపర్రి గ్రామానికి చెందిన మర్రి ఊషయ్య అనే 60 ఏళ్ల వ్యక్తి, 4వ తరగతి విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నల్లగొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. అయితే తాజాగా విచారణ ముగియడంతో.. కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఊషయ్యకు 24 ఏళ్ల కారాగార శిక్ష, రూ. 40 వేల జరిమానా విధిస్తూ.. కోర్టు తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.పోక్సో కోర్టు తీర్పుపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

తెలంగాణ ప్రభుత్వము
సాగునీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజనీరు వారి కార్యాలయము ఇరిగేషన్ సర్కిల్, గజ్వేల్, సిద్దిపేట జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు 01/ఐసి-గజ్వేల్/2025-26 (రెండవ కాల్) తేది: 25.8.2025
మైనర్ ఇరిగేషన్ - సిద్దిపేట జిల్లా, పెద్ద చెరువు యొక్క పునరుద్ధరణ, వర్గల్ గ్రామం మరియు మండలం, సిద్దిపేట జిల్లా.
పని కొరకు తేది 17-9-2025 నుండి తేది: 01-10-2025 వరకు బిడ్లను ఆహ్వానించడమైనది.
పని అంచనా విలువ: రూ. 26.80 లక్షలు
మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ www.tender.telangana.gov.in వెబ్‌సైట్ నందు తేది : 17-9-2025 నుండి చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్, గజ్వేల్, సిద్దిపేట జిల్లా
R.O.No.8173-PP/CL/ADVT/1/2025-26, Date:16.09.2025

## దివ్యాంగుల గుర్తింపు ప్రధానం




**నిర్మల్, సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా లోని ప్రత్యేక ఉపాధ్యాయులకు ప్రశస్త యాప్ మరియు దివ్యాంగ విద్యార్థులకు అందించే ప్రోత్సాహకాలపై నిర్మల్ అర్బన్ మండలంలోని జుమ్మేరాత్ పేట్ ఉన్నత పాఠశాలలో ఒక రోజు శిక్షణ శిబిరం నిర్వహించబడింది. ఇందులో పాల్గొన్న జిల్లా విలీన విద్యా సమన్వయకర్త ఎన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1830 మంది దివ్యాంగ విద్యార్థులు ఉన్నారని వీరందరికీ అవసరమైన ఉపకరణాలు, ప్రోత్సాహకాలు అందించడం కోసం కృషి చేస్తున్నామని, అదేవిధంగా ప్రశాస్త యాప్ ద్వారా ఇంకా పాఠశాలలోని దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థుల్లో ప్రోత్సాహకాలకు అరులు అయిన దివ్యాంగ విద్యార్థులను గుర్తించి, వారికి బ్యాంక్ అకౌంట్లోను తీయించి, ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ప్రశాస్త యాప్ గురించి అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి వారి ద్వారా దివ్యాంగ విద్యార్థులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఆర్ పి లు రాజశేఖర్, విటల్ మరియు ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింగరాయపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**జన్నారం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని సింగరాయపేట గ్రామంలో మంగళవారం రోజున ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రైడే నిర్వహించాలని, దోమల నివారణ చర్యలు, డెంగ్యూ, మలేరియా వ్యాధులపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి నవనీల, హెల్త్ అసిస్టెంట్ దేవమ్మ, ఆశా వర్కర్ తిరుమల గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం




**జన్నారం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన ఉపాధ్యాయుడు దాముక కమలాకర్ ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నాడు. జన్నారం మండల మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళవారం రోజున రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న దాముక కమలాకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడంలో కృషిచేసిన ఉపాధ్యాయుడు దాముక కమలాకర్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల సురేష్, మండల అధ్యక్షుడు దాముక కరుణాకర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు చిట్టిమల్ల భరత్ కుమార్, మేకల మాణిక్యం, కోడే ఇసాక్, సామల లక్ష్మీరాజం, కట్టెకోల మహేష్, సారధి సురేష్, ముల్కల్ల ప్రభాకర్, అల్లాటి రాజన్న, తోకల ఎల్లయ్య, కామిల్ల గంగన్న, మంత్రి రాజ్, మంత్రి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాలో ప్రారంభమైన క్రీడలు..



**మందమర్రి, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి) :** మందమర్రి ఏరియాలో సింగరేణి పాఠశాల మైదానంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 61వ ఔట్ డోర్ కబడ్డీ క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా ఎస్.ఓ టు జి.ఎం విజయ్ ప్రసాద్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ ప్రసాద్ మాట్లాడుతు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎం.డి ఎన్. బలరామ్ అదేశాలతో ఉద్యోగులకు ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏరియా స్థాయిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విజేతలు కోల్ ఇండియా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. కోల్ ఇండియాలో పాల్గొన్న క్రీడాకారులు ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణి సంస్థకు పేరు ప్రఖ్యాతలు తెస్తున్నారని అన్నారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని ఉద్దేశంతో సింగరేణి సంస్థ క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టి క్రీడలు నిర్వహిస్తుందని అన్నారు. మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో తోడ్పడుతాయని అని ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసినవారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షుడు రమేష్, సీనియర్ పి.ఓ జీఎం కార్యాలయం ఎం. కార్తీక్, కోఆర్డినేటర్ శివ కృష్ణ, శాఖ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాలో పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ధన్యవాదాలు



**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** బొగ్గు విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ పెంపు, విశ్రాంత ఉద్యోగులకు, అధికారులకు ఒకే రకమైన వైద్య విధానం అమలు పరచాలని కోల్ కత్తాలోని కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ముందు సోమవారం నాడు ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు కోల్ కత్తా లో పాల్గొన్న కోల్ పెన్షనర్స్, మరియు మంచిర్యాల, హైదరాబాద్, వరంగల్, గోదావరి ఖని, కొత్తగూడెం, భూపాల్ పల్లిలో పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన వారందరికీ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ధన్యవాదాలు తెలిపారు.

## మహిళల భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి

- లాంగ్ పెండెన్సీ కేసుల పరిష్కరణ
- ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్పై అవగాహన
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




**నిర్మల్ సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో నెల వారీ నేర సమీక్షా సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఈ రోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, లాంగ్ పెండెన్సీ కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి కేసు పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలించి, ప్రజలకు న్యాయం ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు. అలాగే మహిళల భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వీటిపై నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, చట్టం-శాంతి పరిరక్షణ, అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో నేరాల నిరోధక చర్యలను కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో నేరాలపై పటిష్ఠ నిఘా కొనసాగించాలని, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావాలని ఎస్పీ, పోలీసు అధికారులకు సూచించారు. మరియు జిల్లాలో అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్ లో ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ఈ కేసుల ఛేదనకు సర్కిల్ పరిధిలో స్పెషల్ టీంలను ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా జిల్లాలో నేరాల సంఖ్యను తగ్గించేందుకు, నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న రౌడీ షీటర్లను ముందస్తుగా గమనించి వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక నిఘా అవసరమని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిలతో పాటు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, ఇన్స్పెక్టర్లు, అన్ని స్టేషన్ల ఎస్హెచ్ఓ లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాత, శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్, భోజనం నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు సేకరించారు. అనంతరం లాబొరేటరీ, స్కానింగ్ కేంద్రం, ఇన్‌వార్డు, అవుట్‌వార్డు, ఆపరేషన్ థియేటర్, ఓపి వార్డు, బాలింతల వార్డులను సందర్శించి రోగుల పరిస్థితి, అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులకు పలు సూచనలు చేస్తూ గర్భిణీలకు, బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలు సమయానికి అందించాలన్నారు. ప్రసవాల సమయంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులతో మృదువుగా, శ్రద్ధగా వ్యవహరించి, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రోగుల విశ్వాసాన్ని నిలబెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆసుపత్రి పర్యవేక్షకులు సరోజ, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు విడుదల

సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెనసురేష్



**నిర్మల్, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని ముధోల్‌లో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం, ముధోల్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగినది ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొమ్మెనసురేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న పంచాయతీ కార్మికుల బ్రతుకులు మాత్రం మారడం లేదని, ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి వేతనాలు చెల్లిస్తే పంచాయతీ కార్మికుల కుటుంబాలు ఎలా పోషించుకుంటారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగ సద్దుల బతుకమ్మ దసరా వస్తున్నప్పటికీ, పండుగ పూట కూడా కార్మికులు పస్తులే ఉండాలా అని ప్రశ్నించారు.

గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ఆర్భాటంగా అంగరంగ వైభవంగా పత్రిక ప్రకటనలు జారీ చేసి ఇప్పటివరకు ఎనిమిది నెలలు గడుస్తున్న గతి లేదు అని అన్నారు. జులై, ఆగస్టు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, ప్రతి కార్మికుడికి రెండు జతల బట్టలు కొబ్బరి నూనె, సబ్బులు బ్లౌజులు బూట్లు తదితర పరికరాలను అందించాలని, ఈ సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు. లేనట్లయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులందరికీ ఐక్యం చేసి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు రతన్, ఉపాధ్యక్షులు భూమన్న బండి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి రవి, సాయి కార్యదర్శి రమ త్రిశల క్రెభర్ కోశాధికారి సాయినాథ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ పుట్టినరోజు వేడుకలు




**మంచిర్యాల ప్రతినిధి/బెల్లంపల్లి సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి :** బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ 69వ జన్మదిన సందర్భంగా బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాట్లాడుతూ శాసనసభ్య లు ఆయురారోగ్యాలతోని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని వేడుకోవడం జరిగిందనీ ఆయన ఆరోగ్యంగా ఉంటేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని సీనియర్ నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య టి.పి.సి.సి. రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, మాజీ బెల్లంపల్లి జడ్పిటిసి కార్కూరి రామచందర్, టిపిసిసి మెంబర్ చిలుముల శంకర్, ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్, జిల్లా జనరల్ సెక్రెటరీ గెలిచేయరాం, చిలువేరు సత్యనారాయణ, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా, మాజీ తాండూరు మండల అధ్యక్షులు సిరంగి శంకర్, మాజీ తాండూర్ మండల జెడ్పిటిసి సభ్యులు బానయ్య, మాజీ కౌన్సిలర్లు బొడ్డు నారాయణ సీనియర్ నాయకులు డికొండ రాజలింగు, ఎండి నహీం, సేవాలాల్ జిల్లా అధ్యక్షులు బండి రాము, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి :** 17వ తేదీన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి పోలీస్, రెవెన్యూ, పంచాయితీ రాజ్, వైద్య ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు వేడుకలలో భాగంగా కొమరం భీమ్ జిల్లా అభివృద్ధిపై సందేశం ఇస్తారని కార్యక్రమానికి వచ్చే వారికి త్రాగునీరు, అల్పాహారం, నీడ, ఇతర అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పాత్రికేయులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలని, వేదిక అలంకరణ పోడియం, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వాహనాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రముఖులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని, కలెక్టరేట్ లో పనిచేసే అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొనాలని, ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలి

బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్



**నిర్మల్, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈ రోజు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో బీజేపీ తెలంగాణ విమోచన దినోత్సవ పోస్టర్లను బీజేపీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించక పోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో బూత్ స్థాయిలో రేపు జాతీయ జెండాలు ఎగురవేస్తామని ప్రకటించారు.

## పీఎఫ్ బీడీ కార్మికుల పెన్షన్ మంజూరు

- ఆన్లైన్ విధానం ప్రారంభం




**నిర్మల్, సెప్టెంబర్16 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా లోని తానూరు మండలంలో పీఎఫ్ ఉన్న ప్రతి కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలి, ఆన్లైన్ వెంటనే ప్రారంభించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.4016 పెన్షన్‌ను తక్షణం అమలు చేయాలి. నిర్మల్ జిల్లాలో ఈ ఎస్ ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి. రాజీనామా చేసిన కార్మికులందరికీ పెన్షన్, బకాయిలు వెంటనే చెల్లించాలి. పి ఎఫ్ ఉండి బీడీ పెన్షన్ కోసం ఆన్లైన్ అప్లై చేసుకొని వేలాది మంది కార్మికులు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు. బీడీ కార్మికులకు టేకేదార్ 1000 బీడీకి 250 మాత్రమే చెల్లిస్తున్నాడు. ఏప్రిల్ నెల నుంచి 12 డి ఏ రూపాయలు పెరిగింది. బీడీ కార్మికులకు 1000 బీడీ లకు 262 రూపాయలు టేకేదర్ కార్మికులకు చెల్లించాలి కానీ కార్మికుల నుంచి శ్రమ దోపిడీ చేస్తున్నారు. తెలంగాణ బీడీ మరియు సిగార్ వర్కర్స్ యూనియన్, సిఐటియు జిల్లా కార్యదర్శి గంగాధర్, సీఐటీయూ నాయకులు గోదావరి, గంగాధర్, తెలంగాణ బీడీ అండ్ సిగర్ వర్కర్స్ యూనియన్ తానూర్ మండల అధ్యక్షురాలు అమృత, కార్యదర్శి కమల, లక్ష్మి, కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

- పరిశీలించిన జిల్లా బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్



**ఖానాపూర్ సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా 17 బుధవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో నీ మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బిజెపి పార్టీ వర్గాలు తెలిపాయి అయితే మంగళవారం సాయంత్రం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఖానాపూర్ స్థానిక తెలంగాణ చౌక్ లో ఏర్పాటు కానున్న రక్తదాన శిబిరాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ అంక మహేందర్ పోల్ సాని అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు

## నూతన తహసీల్దార్‌ను కలిసిన మీ సేవ నిర్వాహకులు




**సారంగాపూర్, సెప్టెంబర్ 16, (ప్రజాజోతి) :** సారంగాపూర్ మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సంధ్యారాణి ని మంగళవారం రోజు మీసేవ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు శివ ప్రసాద్ గౌడ్, కైసర్, మహేందర్, భూమేష్, సందీప్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎంపి పరామర్శ



**బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి 16 సెప్టెంబర్ :** బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పత్రిక విలేఖరి వర్ని సంతోష్ తండ్రి నారాయణ. (70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం మండల నాయకుల ద్వారా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను కుమారులైన శ్రీనివాస్, సంతోష్ లను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి ధైర్యాన్ని ఇచ్చారు. ఆయన వెంట జిల్లా నాయకులు తాటిబెల్లి రాజు, సీనియర్ నాయకులు కొత్త శంకర్, నానం రమణ, చట్ల ఉత్తం, నంది నర్సయ్య, బొడ్డు బోజ రెడ్డి, జాం సింగ్, రాములు తదితరులు ఉన్నారు.



# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

- భర్త పై వేడి నూనె పోసిన భార్య - చికిత్స పొందుతూ మరణించిన వెంకటేష్




**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 16:** కుటుంబ తగాదాలే కారణం మల్దకల్ ఎస్సై దినకర్ తెలిపిన విరాళ ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం,మల్లెందొడ్డి గ్రామంలో నిద్రిస్తున్న భర్త వెంకటేష్ పై వేడినూనే పోసిన భార్య పద్మ.గత 8 సంవత్సరాల క్రితం వెంకటేశ్ పద్మలకి వివాహం జరిగింది వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు వివాహం అనంతరం భార్య,భర్తలు తరుచుగా గొడవ పడేవారని అందులో భాగంగా ఈ నెల 11వ తేది ఉదయం 5గంటల సమయంలో నిద్రిస్తున్న భర్త వెంకటేష్ పై భార్య పద్మ వేడి నూనె పోసింది వెంకటేష్ కు తీవ్ర గాయాలు కాగ గద్వాల ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమించడంతో డాక్టర్లు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు.అక్కడ చికిత్స పొందుతు సోమవారం సాయంత్రం వెంకటేష్ మరణించడం జరిగింది.ఈనెల 11వ తేదిన సంఘటన జరిగిన రోజు భార్య పద్మను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం పద్మను రిమాండ్ కు తరలించడం జరిగిందని మల్దకల్ ఎస్ఐ నందికర్ తెలిపారు.

# టీపీసీసీ అధ్యక్షుడుని సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీటీ పిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారము హైదరాబాదులో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పిసిసి అధ్యక్షులు కి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మన్నెంకొండ దైవ సన్నిధిలో ఘనంగా అగ్నిగుడం




**దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్నెంకొండ దైవ సన్నిధిలో ఉన్న వీరభద్ర స్వామి ఆలయం వద్ద మంగళవారం తెల్లవారుజామున అగ్నిగుండం కార్యక్రమం ఘనంగా జరిగింది. వీరభద్ర స్వామికి అర్చకులు నాగరాజు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూలమాలతో ఘనంగా అలంకరణ చేశారు. తదుపరి వీరభద్ర స్వామి చిత్రపటాన్ని మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రాంగణం వద్దకు తీసుకొని వచ్చి అక్కడ నందికొల సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరము అగ్ని గుండం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు నిప్పులో నడుచుకుంటూ ఖడ్గాలు చదువుతూ ముందుకు వెళ్లారు. ఓం నమశ్శివాయ హర శంభో శివ శంకర అంటూ భక్తులు అగ్నిగుండ కార్యక్రమంలో పాల్గొన్నారు. అగ్నిగుండం కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సందడితో ఆలయ ప్రాంగణం మొత్తం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది వారు పాల్గొన్నారు.

# నలుగురు విద్యార్థులపై 30 మంది విద్యార్థులు దాడి



**దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి**నలుగురు విద్యార్థులపై ఏకంగా 30 మంది విద్యార్థులు దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన దేవరకద్ర మండల కేంద్రంలోని చిన్నచింతకుంట మండల కేంద్రానికి సంబంధించిన మహాత్మ జ్యోతి బా పూలే సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఆదివారం అర్ధ రాత్రి జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. 9వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ఉపాధ్యాయులకు తోటి విద్యార్థులు కొంతమంది విద్యార్థులకు చెడు అలవాట్లు ఉన్నాయని సమాచారం అందించార నే అక్కసుతో అదే తరగతికి చెందిన 30 మంది విద్యార్థులు ఆ నలుగురి విద్యార్థులపై ఆదివారం అర్ధరాత్రి దాడి చేశారు. ఆ నలుగురు విద్యార్థులను 30 మంది విద్యార్థులు వేగంగా పాఠశాల తరగతి గదులు మూసి వారిని వీవ క్షణ రహితంగా దాడి చేసి కొట్టడం జరిగింది. ఈ విషయము బయటకు ఎక్కడైనా చెప్తే ఇంకా ఎక్కువ కొట్టడం జరుగుతుందని విద్యార్థులు వారిని బెదిరించారు. తీవ్రంగా గాయపడిన విద్యార్థులు కూడా ఎవరికి చెప్పకుండా దాచిపెట్టారు. చివరకు పాఠశాలలో పనిచేస్తున్న వంట మనిషికి సమాచారం అందడంతో ఈ విషయం గురించి ప్రిన్సిపల్ కు సమాచారం అందించారు. ఈ దాడి గురించి ఆ నలుగురు విద్యార్థులను ప్రిన్సిపాల్ అడగగా పూర్తి వివరాలు వారికి చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని పై అధికారులకు సమాచారం అందించడం జరిగిందని నలుగురిపై దాడి చేసిన 30 మందివిద్యార్థులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రిన్సిపాల్ మంగళవారం తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది కూడా అక్కడ జరిగిన సంఘటన వివరాలను తెలుసుకొని ఇక ముందు అలా జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ ను కోరారు.

# చురుకుగా సాగుతున్న కోర్టు భవన నిర్మాణం పనులు



**దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా మంజూరైన కోర్టు భవన నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయి. దసరా పండుగ వరకు ఈ నిర్మాణం పనులు పూర్తయ్యే విధంగా అధికారులు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. కాంట్రాక్టర్ కూడా దగ్గర ఉండి నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేసినందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. మొత్తం మీద కోర్టు భవన నిర్మాణ పనులు చకచగా సాగుతున్నాయ్.

## ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోండి

- గత పాలకుల తప్పిదంతో ఇల్లు కోల్పోయాను
- మండల, గ్రామ అధికారులు మా పేరు తొలగించారు
- గద్వాల ఎమ్మెల్యే మా మీద దయ చూపాలి
- ధరూర్ మండలవాసి తిప్పన్న ఆవేదన
- కలెక్టరేట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న బాధితుడు
- ఐదు నెలలు గడిచినా కరువైన స్పందన

**గద్వాల (ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 16:** కలెక్టర్ గారూ, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారూ.. నాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి న్యాయం చేయండి అంటూ జోగులంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం అల్వలపాడు గ్రామానికి చెందిన కెపీ తిప్పన్న వేడుకుంటున్నాడు. తిప్పన్నకు అల్వాల్ పాడు గ్రామంలో పూరి గుడిసెలో కుటుంబ సభ్యులతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు తిప్పన్న మాట్లాడుతూ, నాకు గత ప్రభుత్వంలో ఇల్లు రాలేదు.ఈ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు లిస్టులో మా పేరు వచ్చింది అయితే ఇల్లు కట్టుకుందాం అనే సంతోషించేలోపే తన ఆశలు ఆవిరయ్యాయని తెలిసి వాఎదన చెందాడు. లిస్టులో ఉన్నటువంటి తన పేరును మండల అధికారి, గ్రామ అధికారి తొలగించడం జరిగిందని తెలుసుకున్న తిప్పన్న.. లిస్టులో నుండి మా పేరు ఎందుకు తొలగించారని ఎంపీడీవోని, గ్రామ సెక్రెటరీని నిలదీయగా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు ఇల్లు మంజూరు అయిందని.. మంజూరు కావడమే కాకుండా 41800 కూడా బిల్లులు తీసుకున్నట్లు యాప్ లో చూపిస్తుందని తెలిపారు. కాబట్టి మీ పేరు తొలగించడం జరిగిందని వారు తెలపడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడు. నాకు ఇల్లు లేదు నాకు ఎలాగైనా మంజూరు చేయండని అధికారులను ప్రాధేయపడగా.. మా చేతిలో ఏమి లేదని, మేము ఏమి చేయలేమని కలెక్టర్ తోనే మాట్లాడుకో అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. అదే విషయమై గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ను మే 5న కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై తిప్పన్న మాట్లాడుతూ.. నాకు ఈ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు లిస్టులో పేరు రావడం జరిగింది ఆ పేరును అధికారులు తొలగించినారని తొలగించడమే కాకుండా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది ఇందిరమ్మ ఇల్లు ద్వారా బిల్లు కూడా మీరు తీసుకున్నారని తెలుపుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో గాని ఎప్పుడు కూడా మేము ఇల్లు కావాలని అప్లికేషన్ చేయలేదు. అప్లికేషన్ చేయందే ఏవిధంగా నేను బిల్లు తీసుకున్నట్టు వస్తుందని అన్నారు. గత పాలకులు గ్రామ సర్పంచ్ గాని, గ్రామ సెక్రెటరీ గాని, మండల అధికారులు గాని నేను ఇల్లు కట్టకున్న కూడా కట్టినట్టు పత్రాలు సృష్టించి నాఇంటి మీద బిల్లు తీసుకున్నారని బాధను వెలిబుచ్చారు. గత పాలకులు ఎవరు తప్పిదం చేసినారో మాకైతే తెలియదు గానీ నేను నా ఇంటి మీద బిల్లు తీసుకున్నామని అన్యాయంగా మాకు తెలియకుండానే మా ఇంటి మీద బిల్లు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఒకవేళ నేను మా గ్రామంలో పునాది వేసి బేస్ మెంట్ కట్టి బిల్లు తీసుకున్నట్టయితే నాకు ఇందిరమ్మ ఇల్లు అవసరం లేదు కదా అని ఆవేదన వ్యక్తం చేశారు. అలా బిల్లు తీసుకుని ఉంటే నేను ఎందుకు మీ దగ్గరికి వచ్చేవాని అని తెలిపారు. అయితే కలెక్టర్ వెంటనే స్పందించి అధికారులను పంపించి ఎంక్వయిరీ చేయిస్తానని చెప్పడం జరిగిందని అన్నారు. కానీ ఇంతవరకు ఎలాంటి స్పందన రాలేదని తన బాధను వెలిబుచ్చారు. కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నాకు ఇందిరమ్మ ఇల్లు విషయంలో న్యాయం చేసి నా కుటుంబానికి అండగా నిలబడాలని వేడుకుంటున్నానని తెలిపారు.

# అసలే ఇల్లు కట్టలేదు..కట్టని ఇల్లుకు బిల్లు మంజూరి

- లబ్ధిదారుని పేరుతో 41,800 స్వాహా - లబోదిబోమంటున్న లబ్ధిదారులు




**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 16:** కట్టని ఇంటికి లబ్ధిదారుని పేరుమీద గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 41,800 రూపాయలు ఇందిరమ్మ బిల్లు స్వాహా చేసిన తతంగం జోగులాంబ గద్వాల జిల్లాలో చోటుచేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం అల్వాల పాడుకు చెందిన కేపి తిప్పన తండ్రి కెపి గొర్ల నర్సన్న అనే వ్యక్తి పేరుమీద ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయినట్టు రికార్డులుచూపిస్తున్నాయిఅసలు గమ్మత్తు ఏమిటంటే తిప్పన్నకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు మంజూరై 41,800 రూపాయలు డ్రా చేసినట్లు రికార్డుల్లో చూపిస్తున్నా అసలు తిప్పన్న ఇల్లే కట్టుకోలేదు ఇప్పటికీ రేకుల గుడిసెలోనే కాపురం చేస్తున్నాడు.గత కాంగ్రెస్ హయాంలో పేదలు పక్కా ఇల్లు నిర్మించుకొని బాగుపడాలని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తే అధికారులు బ్రోకర్లు కుమ్మక్కై ఎన్నో ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారుల ప్రమేయం లేకుండానే కొన్ని లక్షల రూపాయలను స్వాహా చేసినట్టు గతంలో కొందరు అధికారులను సస్పెండ్ చేసినట్టు పలు పత్రికల్లో కథనాలు వెలబడ్డాయి. అధికారుల లాలుచితనం లబ్ధిదారులకు శాపం గతంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను ఆర్థిక స్తోమత ఉన్న వాళ్లు కొందరు ఇండ్లు నిర్మించుకుంటే ఆర్థిక స్తోమత లేని వాళ్ళు ఇల్లు నిర్మించుకోలేక ఊరికే ఉన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పట్టాలను తీసుకొని అధికారులు బ్రోకర్లు కుమ్మక్కై వాళ్ల పేరు మీద లబ్ధిదారుల ప్రమేయం లేకుండానే బిల్లు స్వాహా చేశారు.అప్పుడు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ఇంటి నిర్మించుకోకుండా ఉన్న లబ్ధిదారులు ఇప్పుడు ప్రభుత్వం ఐదు లక్షలు ఇస్తుందని తెలియగానే ఇల్లు నిర్మించుకోవడానికి పూనుకుంటే గతంలోని అధికారుల కుంభకోణం వల్ల బిల్లు మంజూరైనట్టు చూపిస్తున్నందు వల్ల లబ్ధిదారులు అవాక్కయ్యారు.అసలు మేము ఇల్లే కట్టలేదు మాకు బిల్లు ఏవరిచ్చారు అంటూ తమ బాధను వెళ్ల బుచ్చు కొంటూ లబోదిబోమంటున్నారు. అల్వాలపాడు కు చెందిన తిప్పన ఇంటి మంజూరు కోసం దాదాపు గత ఆరు నెలల నుంచి గ్రామపంచాయతీ మొదలుకొని మండల ఎంపీడీవో,కలెక్టర్ ఆఫీస్ కి ఎన్ని సార్లు తిరిగిన అధికారులు మాత్రం నీ పేరున బిల్లు మంజూరైనది మేమేమి చేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు.ఒక నెల కింద జిల్లా కలెక్టర్ పరిశీలనకు పంపిస్తామంటూ చెప్పడం వల్ల కొందరు అధికారులు వచ్చి పంచనామా చేసి వెళ్లారు.అయినను పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నది. నా పరిస్థితి ఏమిటని తిప్పన్న అధికారులను ప్రశ్నించడం జరిగింది. ప్రస్తుత పాలకులైన అధికారులైన నాలాంటి సమస్యను ఎందరో పేదవారుఎదుర్కొంటున్నారని కాబట్టి మాకు పరిష్కార మార్గం చూపండని వేడుకుంటున్నాడు. ప్రభుత్వ పథకాలు అంటే అందరికీ ఆశగానే ఉంటుంది అందులో భాగంగానే గతంలో కానీ ఇప్పుడు కానీ ప్రభుత్వ పథకాలు పేదలు బాగుపడాలని ప్రభుత్వం పథకాలను విడుదల చేస్తే, ప్రజలు పథకాల కోసం దరఖాస్తు చేసుకుంటే అధికారులు డబ్బుకి కక్కుర్తి పడి,ఈ విధమైన మోసాలు చేస్తే బీదల పరిస్థితి ఏంటని అల్వాలపాడు తిప్పన పరిస్థితి లాగానే జిల్లాలో ప్రతి మండలంలో ఇటువంటి తప్పిదాలు చేసిన అధికారులపై ప్రభుత్వాలు ఇకనైనా పైరవీదారులపై,గతంలో తప్పిదాలు చేసిన అధికారులపై ఎంక్వయిరీ కమిషన్ ఏర్పాటు చేసి శాఖ పరమైన చర్యలు తీసుకొని మోసపోయిన లబ్ధిదారులకు న్యాయం చేకూర్చాలని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. "వివరణ"పంచాయతీ కార్యదర్శితో చెరవాణిలో సంప్రదించగా గతంలో తిప్పన్నకు ఇల్లు మంజూరై బిల్లు డ్రా చేసినట్లు రికార్డులుచూపిస్తున్నాయని అందువల్ల మేము ఏమి చేయలేమని నాపరిధిలో ఏమి లేదని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న మండపాలు



**దేవరకద్ర సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవరకద్ర మండల కేంద్రంలో మండపాలు సిద్ధం అవుతున్నాయి. ప్రతి సంవత్సరము పోచమ్మ ఆలయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవ సందర్భంగా అమ్మవారి విగ్రహం కూడా తీసుకొని రావడం జరిగింది. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కూడా దేవి శరన్నవరాత్రి ఉత్సవ సందర్భంగా మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని విధాలా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు చెప్పారు.

## ఎల్ఓసిని అందించిన ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 16:** రాజోలి మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు ఎమర్జెన్సీ ఆపరేషన్ కొరకు ఎల్ఓసి కాఫీ అందించిన ఎమ్మెల్యే జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ కు, 500000,లక్షలు బోయచంద్రన్నకు 500000 లక్షలు ఎమర్జెన్సీ ఆపరేషన్ కొరకు ఇద్దరికీ ఎల్ ఓసి కాఫీ లను అందజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు. ఈ కార్యక్రమంలో అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్,కిషోర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 16ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నూతన విద్యార్థులను స్వాగతించి, ఉన్నత విధ్య లో ముందుకు సాగాలని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల గురించి వివరించారు. అదేవిదంగా కళాశాల అభివృద్ధికి కొత్త భవన నిర్మాణాలు, ఆధునిక సదుపాయాల ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ప్రతిభ కనపర్చి చదివిన కళా శాలకు, తల్లితండ్రులకు, రాష్ట్రానికి, దేశానికి గౌరవం తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మాజీ కౌన్సిలర్స్ ఉపాధ్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.




## 'యాత్రా దానం' అనే వినూత్న పథకానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం



- గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రా దానం' అనే వినూత్న పథకానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్లో యాత్ర దానం పథకం కు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రా దానం' అనే వినూత్న పథకానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టిందన్నారు. వ్యక్తుల పుట్టిన రోజులు, వివాహ మహోత్సవాలు, పండుగలు, ఇతర శుభ కార్యాల సమయంలో పేద విద్యార్థులకు విజ్ఞాన యాత్రలు, భక్తులు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు, విహార యాత్రలకు తీసుకెళ్ళడానికి సంస్థ ద్వారా బస్సులను బుక్ చేసి తీసుకెళ్ళడమే ఈ 'యాత్ర దానం' ముఖ్య ఉద్దేశమన్నారు. ఆర్టీసీ డిఎం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు 12 వేల విలువ గల డిజిటల్ ఐడెంటిటీ కార్డ్లు పంపిణీ

– పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠోబ






**రాయపర్తి సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోనిజడ్పీహెచ్ఎస్ కొత్తూర్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం నిమ్మతి దినేష్ కన్నా టీచర్ ఎస్సే బయోసైన్స్ జ్ఞాపకార్థం వారి సతీమణి బోట్ల జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. విఠోబా ప్రోత్సాహంతో దాదాపు 12 వేల విలువగల డిజిటల్ ఐడెంటిటీ కార్డ్స్ విరాళంగా బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు కుమ్మరి బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి ఐడి కార్డ్స్ బహుకరించిన జ్యోతి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రమాదేవి, అనురాధ, రజిత, శ్రీదేవి, స్టాఫ్ సెక్రటరీ కందగట్ల రమేష్, కూసూరి రమేష్, సర్వేశ్వర్, శ్రీనాథ్ పిడి, నరేష్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా. ఉత్సాహంగా ప్రారంభమైన చెన్నారావుపేట, నెక్కొండ జోనల్ 69వ ఎస్జిఎఫ్ఐ క్రీడలు

శారీరక మానసిక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయి : డిఇఓ రంగయ్య నాయుడు





**చెన్నారావుపేట సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** చెన్నరావుపేట సిద్ధార్థ హై స్కూల్ ఆవరణలో 69వ ఎస్జిఎఫ్ఐ చెన్నారావుపేట మరియు నెక్కొండ జోనల్ క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈఓ రంగయ్య నాయుడు హాజరై, విద్యార్థులకు క్రీడల ద్వారా క్రమశిక్షణ, పోటీ తత్వం, సహన శక్తి వంటి విలువలు పెంపొందు తాయని క్రీడాకారులను ఉత్తేజపరిచేలా సందేశం ఇచ్చారు. తాను స్వయంగా స్విమ్మర్ నని, విద్యార్థి దశలో క్రీడలపై ఆసక్తితో ఉన్నందునే అవి శారీరక మానసిక వికాసం పెంపొందించడానికి దోహదపడ్డాయి అని స్వీయ అనుభవాలను విద్యార్థులకు వివరించారు. నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వంతో క్రీడల్లో పాల్గొని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. జోనల్ కార్యదర్శి వీరగోని స్వప్న ఆధ్వర్యంలో అండర్-17 ,అండర్ 14 ఖోఖో,వాలీబాల్, కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ క్రీడోత్సవాల నిర్వహణకు, మెమెంటోలకు మరియు క్రీడాకారుల దుస్తులకు తొగరు చెన్నారెడ్డి 50వేల రూపాయలు అందించారు. సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి 600 మంది క్రీడాకారులకు భోజనాలు, స్టేజి అలంక రణ మరియు ఇతర వసతులు కల్పించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా విద్యాశాఖ ఏఎంఓ సుజన్ తేజ, జిల్లా పరిక్షల బోర్డు కార్యదర్శి గారె కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా ఎస్జిఎఫ్ఐ సెక్రెటరీ సారంగపాణి, సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, జోనల్ సెక్రెటరీ వీరగోని స్వప్న, నెక్కొండ ఎంఈఓ రవికుమార్, ఎస్ రమేష్, పాపయ్యపేట స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రభాకర్ రావు , వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, బిక్షపతి,రమేష్, సతీష్ ,మంజుల, సుజాత, కమలమ్మ, నరసింహ రాములు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో చెన్నారావుపేట మరియు నెక్కొండలోని వివిధ ఉన్నత పాఠశాలల నుంచి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రెండు రోజులపాటు క్రీడల నిర్వహణ జరగనుంది. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఈ క్రీడోత్సవాలను వీక్షించి క్రీడాకారులను అభినందించారు.

## బతుకమ్మ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం



**పలిమెల సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో దసరా మరియు బతుకమ్మ ఏర్పాట్లపై మంగళవారం రోజున మండల ప్రత్యేక అధికారి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి క్రాంతి కిరణ్ సన్నహకా సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశంలో ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో బతుకమ్మ ఆడే స్థలాలలో శానిటేషన్ మరియు లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చల్లా ప్రకాష్ రెడ్డి, తాసిల్దార్ అనిల్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ మంగీలాల్, మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న జోనల్ ఎస్ జి ఎఫ్ క్రీడలు

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 16) :** ఈ నెల 19 మొగుళ్ళపల్లి జోనల్ ఎస్ జి ఎఫ్ క్రీడలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎస్ జి ఎఫ్ జోనల్ చైర్మన్ మండల విద్యాధికారి లింగాల కుమారస్వామి, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండెల్లి రాజయ్య తెలిపారు. ఈ నెల 19న చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మూడు మండలాలను కలిపి మొగుళ్ళపల్లి జోనల్ స్థాయి ఎస్జిఎఫ్ క్రీడలు అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలలో 450 మంది క్రీడాకారులు ఈ జోనల్ స్థాయి క్రీడోత్సవాలలో పాల్గొంటారని తెలిపారు.

# పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్..

- విద్యార్థుల్లో అభ్యసన స్థాయిలు మెరుగ్గా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**హనుమకొండ 16 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరులోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.. విద్యార్థుల అభ్యసన స్థాయి తక్కువగా ఉందని, అభ్యసన స్థాయిని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరులోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలోని ఏడు, ఎనిమిది, పదో తరగతులను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. పదో తరగతి విద్యార్థులను గణిత సబ్జెక్టుకు సంబంధించిన పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రి మిడ్లెన్ టెస్ట్ పరిశీలించారు. విద్యార్థుల ప్రవర్తన రీతి ఎలా ఉంటుందని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. డ్రగ్స్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో మెరుగ్గా ఉండేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగ్గా ఉండాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించా లన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంఈఓ శ్రీధర్, తదితరులతోపాటు పాఠశాల ప్రిన్సిపల్ అనితా కుమారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# పంట కాపాడుకోవడం కోసం కష్టాలు

- యూరియా కోసం రైతులు ఇబ్బందులు - రైతాంగానికి యూరియా కొరత మండలంలో కష్టాల పర్వం
- టిఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్





**ఎల్కతుర్తి సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, టోకెన్ల ప్రకారం ఒక రైతుకు రెండు బస్తాలు చొప్పున యూరియా పంపిణీ చేస్తున్నారు అయితే మంగళవారం టోకెన్లు ఇవ్వడం లేదని మండలంలోని రైతులు తెలియజేశారని సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు టోకెన్లు ఇప్పించడం జరిగిందని హింగే భాస్కర్ తెలియచేస్తూ మండల కేంద్రంలో యూరియా కొరత రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత వానాకాలం వ్యవసాయంలో అత్యంత కీలక దశలో రైతులు ఎరువుల కోసం అల్లాడు తుండటం గమనార్హం. యూరియా లేక పంటలు వాడి పోతున్నాయనే ఆందోళనలో రైతులు రాత్రింబవళ్లు సొసైటీ, బ్యాంకు ముందు క్యూలైన్లలో గడుపుతున్నారు. నిద్రాహారాలు మాని పడిగాపులు కాస్తూ, ఎరువుల కోసం వేచి చూసే పరిస్థితి రైతాంగం రోజువారీ జీవితాన్ని దెబ్బతీస్తోంది. చాలామంది రైతులు వయస్సు, అనారోగ్యం కారణంగా గంటల తరబడి క్యూలైన్లో నిలబడలేక ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది రైతులు అనారోగ్య సమస్యలకు గురీ అవుతుండగా, వర్షం, ఎండలతోనూ నిల్చోవడం మరింత భారమవుతోంది. రైతుల బాధలు వర్ణనాతీతం అని హింగే భాస్కర్ ఆవేదనతో తెలిపారు. యూరియా సరఫరాలో జాప్యం రైతాంగాన్ని నేరుగా ప్రభావితం చేస్తోంది. పంటకాలం మధ్యలో ఎరువు అందకపోతే దిగుబడులు తీవ్రంగా తగ్గే అవకాశం ఉందని, ఇది రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత కుదేలు చేస్తుందని ఆయన హెచ్చరించారు దేశానికే వెన్నెముక లాంటి రైతు అష్ట కష్టాలు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కష్టాలను గుర్తించి, ప్రభుత్వం తక్షణమే యూరియా సరఫరాను సక్రమంగా నిర్వహించాలని, ప్రతి రైతు అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని పారదర్శకంగా పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతాంగం ఊపిరి పీల్చే రోజు ఎప్పుడోనని ఎదురు చూస్తున్న పరిస్థితి ఎల్కతుర్తి మండలమంతా కనిపిస్తోంది. పంటలతో పాటు రైతుల కలలు వాడిపోకుండా అధికార యంత్రాంగం వెంటనే చురుకుగా కదలాలన్నది సమితి నేతల అభ్యర్థన. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి అధ్యక్షులు హింగే భాస్కర్, మండల కార్యదర్శి కోదాటి రామారావు, నార్ల గిరి మొగిలి, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



**హన్మకొండ 16 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి). :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హైదరాబాద్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట నూతన మల్టీ మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని కోరారు. ఈ బస్టాండ్ నిర్మాణం ద్వారా ప్రయాణీకు లకు విశేష ప్రయోజనం చేకూరుతుందని అభి ప్రాయ పడ్డారు. భూపాలపల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటు, భూపా లపల్లిని హసన్‌పర్తి రోడ్ లేదా భూపాలపల్లి జిల్లాకు దగ్గరగా ఉన్న ఉప్పల్, కమలాపూర్ రైల్వేస్టేషన్‌లకు అనుసంధానించే కొత్త రైల్వే లైన్ నిర్మాణంతో ప్రజా ప్రయోజనంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి జరుగుతుం దన్నారు. ఇప్పటికే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని సీఎంను కోరారు. అలాగే నష్కల్ నుండి హసన్పర్తి, చింతల్‌పల్లి నుండి నష్కల్ వరకు రెండు కొత్త రైల్వే బైపాస్ లైన్లను ప్రతిపాదించారని, ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లు వరంగల్ మాస్టర్ ప్లాన్ 2041కి విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం గానీ కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) గానీ స్థానిక ప్రతినిధులను సంప్రదించకుండానే తయారు చేయబడ్డాయని ఎంపీ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రతిపాదనలను పునఃపరిశీలించడం ద్వారా ఓ ఆర్ ఆర్ ను ఆనుకుని రైల్వే మౌలిక సదుపాయాలను ప్లాన్ చేయాలని, అప్పుడు రైతుల సమస్య తీరుతుం దని, ట్రాఫిక్ సమస్య ఉండదని, వరంగల్ నగర ప్రణాళికతో పాటు అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై కూడా గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కలసి వినతి పత్రం సమర్పించినట్లు వెల్లడించారు. రైల్వే అలైన్మెంట్ మార్పు విషయం వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ సీఎంకు విజ్ఞప్తి చేసారు. వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఎంతో గొప్ప చారిత్రాత్మక దేవాలయాలైన శ్రీ భద్రకాళి ఆలయం, వేయి స్తంభాల ఆలయం తో పాటు చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం యొక్క సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం సహకరించాలని, కేంద్ర ప్రభుత్వంతో వీలైనంత త్వరగా ఆలయాల అభివృద్ధిపై చర్చించి, అవసరమైన నిధులను త్వరగా మంజూరు చేసే విధంగా చూడాలని కోరారు. వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన దేవాలయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కోటగుల్లు (ఘణపూర్ దేవాలయాన్ని), నాపాక, రెడ్డి గుడి దేవాలయాల పునరుద్ధరణను వేగవంతం చేయాలని సీఎం కోరారు.ఈ మేరకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి వినతిపత్రం అందజేస్తామని తెలియజేసారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**దామెర, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని రూరల్ హెల్త్ సెంటర్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్, పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ.. లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి 88 మందికి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.

సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవా లని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా.జె.కిషన్ రావు, డా.మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఎ.గంగాధర్, రజాకర్, శ్రీకాంత్, రమేష్, కిట్స్, వరంగల్ విద్యార్థి జి.వర్షిత్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో యాత్ర దానం...



**పరకాల, సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి) :** టీజీఎస్ ఆర్టీసీ సంస్థ అందిస్తున్న యాత్ర దానం బస్సు సర్వీస్ లను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, పరకాల డిపో మేనేజర్ రాంప్రసాద్ లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ సంస్థ ద్వారా ప్రారంభించిన యాత్ర దానం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనాధలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను వివిధ కార్యక్రమాలైన దైవదర్శనాలకు, విహార, వైజ్ఞాన యాత్రలకు, పుణ్యక్షేత్రాలకు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. దాతల సహకారంతో ఈ యాత్ర దానం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఇండియన్ అసోసియేషన్ ఫిజియోథెరపిస్ట్ వరంగల్ జిల్లా కన్వీనర్‌గా ఎన్నికైన డాక్టర్ సాదు రోహిత్,



**పరకాల, సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి :** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ వరంగల్ జిల్లా కన్వీనర్‌గా డాక్టర్ సాదు రోహిత్‌ను ఎన్నుకున్నట్లు డాక్టర్ పూర్ణ చంద్రశేఖర్ అధికారికంగా ప్రకటించారు. ఎన్నికకు ముఖ్య అతిథులుగా దక్షిణ జోన్ సిఈసి లీడర్‌గా డాక్టర్ అంజని కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పూర్ణచంద్రశేఖర్, (ఐఏపి)మంచిర్యాల జిల్లా కన్వీనర్ డాక్టర్ ఆకుల విజయ్ కుమార్ అజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్‌గా ఎన్నికైన డాక్టర్ రోహిత్ సాదుకి, కమిటీ సభ్యులకు శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్నందుకు, విధులు సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. నా ఎన్నికకు సహకరించిన డాక్టర్లకు, సహచరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికైన నూతన కమిటీ డాక్టర్లు రందీర్ మడిశెట్టి, సామ్రాట్, రామకృష్ణ నగేష్ బాబు, రాకేష్ మేకల, గంప శ్రీనాథ్, వెంకటేశ్వరరావు, హరీష్, వెంకన్న, ప్రవళిక,ఇమ్మడి మౌనిక, కిరణ్, శేఖర్ వంశీధర్, ఉమాశంకర్ వాసిర్ నిఖిల, మధు గౌడ్, సాయికుమార్, బాలక్రిష్ణ, ప్రీతి, మౌనిక, కళ్యాణ్, షాజియా నగేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## భూ సేకరణకు రైతులు సహకరించాలి

: ఆర్డీవో రాథోడ్ రమేష్



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** గౌరవెల్లి ప్రాజెక్టు నుంచి వచ్చే కెనాల్ కోసం భూ సేకరణకు రైతులు సహకరించాలని ఆర్డీవో రాథోడ్ రమేష్ కోరారు. మంగళవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ముస్తాఫాపూర్,ముత్తారం, మల్లారం ముంపునకు గురవుతున్న రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... కాలువ నిర్మాణానికి 60 ఎకరాల భూమి అవసరం ఉందన్నారు.ఈ మేరకు రైతుల అభిప్రాయాలు స్వీకరించి, నిర్మాణానికి సహకరించాలన్నారు. నష్టపోతున్న రైతులకు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందిస్తామని తెలిపారు.ఆయన వెంట ఎమ్మార్వో రాజేశ్, డీఈ చైతన్య ఉన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన వరంగల్ సీపీ

- ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సైబర్ అవగాహన సదస్సు
- ముఖ్య అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హాజరయ్యారు





**హన్మకొండ 16 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** హన్మకొండ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం సైబర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. సీపీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, సైబర్ బానిసత్వం వంటి సైబర్ నేరాలపై వివరించారు. అప్రమత్తతతో ఉండి ఇలాంటి మోసాలకు బలికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

## కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం

– రాయపర్తిఎస్సై ముత్యం రాజేందర్



**రాయపర్తి సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా గాయపర్తి మండలం జిల్లా పరిషత్ పాఠశాల కొత్తూరులో రాయపర్తి ఎస్సై రాజేందర్ సైబర్ క్రైమ్ ఫై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారూ. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మార్కులు వచ్చిన విద్యార్థి గొప్పవాడు కాదు, వ్యక్తిత్వం ఉన్నవారే గొప్పవారని, సైబర్ క్రైమ్ అనేది పర్సనల్ మరియు ఫైనాన్షియల్ క్రైమ్ అని ఎలా జరుగుతాయో వివరించారు. ఈ విషయాలు పట్ల తల్లిదండ్రులకు వివరించాలి అన్నారు. ఏ లాంటి ఓటిపిలను కూడా ఓపెన్ చేయకూడదని వివరించారు. వాట్సప్ కు ఫేస్బుక్ కు మధ్యలో బేదాన్నీ వివరించారు. అమ్మాయిల అక్రమ రవాణా, మత్తు పదార్థాల వినియోగం, అనుమానాస్పద వ్యక్తులు, టీజింగ్ జరిగినప్పుడు 100కు డయల్ చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిమిర్యాల వద్ద త్రిబుల్ ఆర్ బాధితుల రాస్తారోకో

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి) : త్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ ను మార్చాలని డిమాండ్ చేస్తూ సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల రైతులు చౌటుప్పల్ మునుగోడు



రహదారిపై మంగళవారం రాస్తారోకో చేశారు. ప్రభుత్వం కొంతమంది పెద్దల భూముల కోసం అలైన్మెంట్ మార్చిందని, వెంటనే ఈ అలైన్మెంట్ ను మార్చి రైతులకు న్యాయం చేయాలని కోరారు. త్రిబుల్ ఆర్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, శ్రీనివాసాచారి, దొంతగోని పెద్దలు, దోనూరు నర్సిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాశం భాస్కర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి లోటు

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్**

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాశం భాస్కర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.



పాశం భాస్కర్ రెడ్డి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశాడని ఐలయ్య యాదవ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ, వంగూరి సత్తయ్య యాదవ్, బిక్షపతి నాయక్, కుక్కల నరసింహ, శీను నాయక్, పరసనగోని నరసింహ, దుబ్బాక నరసింహ, మెరుగు నాగేంద్రబాబు, మెరుగు గిరి, జలంధర్, బండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దుకై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి

నాంపల్లి,సెప్టెంబర్,16(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం రేవెల్లి యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్మిక వర్గానికి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు. లేబర్ కోడ్స్ రద్దుకై సమరసిల ఉ ద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రభుత్వ రంగ




సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు ద్వారా దత్తం చేస్తుందని విమర్శించారు. ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించడానికి చేయడానికి విద్వేష రాజకీయాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని దోచుకోవడానికి పెట్టుబడుదారులకు అవకాశం ఇస్తే అదేవిధంగా ఈ రాష్ట్రంలో పరోక్షంగా కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తుందని, దానికి పని గంటల పెంపు ఉ దాహరణ అని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలు చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల నాయకులు నాంపల్లి శ్రీనివాస్, బుడిగ, యాదగిరి, ఎదుల్ల సునీత, కోరే లలిత, శంకరమ్మ, నాంపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలి

**డిఐఓ భాను నాయక్**

నడిగూడెం, సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి: నిత్యం చదువులతో ఒత్తిడికి గురికాకుండా విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడం పాటు మానసిక ఉల్లాసం కలిగించేందుకు ఇంటర్ బోర్డు జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు క్రీడా పరికరాలను మంజూరు చేసిందని డిఐఓ భాను నాయక్ పేర్కొన్నారు మంగళవారం నడిగూడెం కేవీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో



విద్యార్థులకు నూతనంగా కొనుగోలు చేసిన క్రీడా పరికరాలను కళాశాల ప్రిన్సిపల్ కు అందజేశారు. ప్రతిరోజు సాయంత్రం ఒక గంట విద్యార్థులకు క్రీడల కోసం కేటాయించాలన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అధ్యాపకులు చొరవ తీసుకోవాలని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఈ ఏడాది ఇంటర్ ఉత్తీర్ణత శాతం 70% గా నిర్ణయించినందున ప్రతి అధ్యాపకుడు నిర్ణయించిన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలి అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఏదుల రిజర్వాయర్ వద్ద ఎఫ్ఎస్ఎల్ పెంచొద్దు

- **సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలతో పాటు ఇండస్ట్రియల్ పార్కుకు తాగునీరు**
- **శివన్నగూడెం రిజర్వాయర్ కు నీళ్లు వచ్చే కాలువలను సర్వే చేయండి**
- **చౌటుప్పల్ మండల సాగునీటి కోసం చిన్న మూసి వద్ద లిఫ్ట్ కు సర్వే చేయండి**
- **ప్రభుత్వ ఇంజనీర్లు, రిటైర్ ఇంజనీర్లతో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్ష**

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి) : శివన్న గూడెం రిజర్వాయర్ కు నీళ్లు తీసుకువచ్చే కాలువల నిర్మాణం కోసం సర్వే చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ ఇంజనీర్లు, రిటైర్డ్ ఇంజనీర్ల బృందానికి సూచించారు. మంగళవారం హైదరాబాదులోని తన



నివాసంలో ఇంజనీర్లతో రాజగోపాల్ రెడ్డి సమీక్ష చేశారు. ఎదుల రిజర్వాయర్ నుండి శివన్నగూడెం రిజర్వాయర్ కు నీటిని తరలించే పాయింట్ వద్ద పూర్తి నీటి సరఫరా స్థాయిని (ఎఫ్ ఎస్ ఎల్) 437. 375 గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లకు సూచించారు. అక్కడి ఇంజనీర్లు ఆ స్థాయిని 440గా మార్చాలని వాదిస్తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా దానికి ఒప్పుకోవద్దని తెలిపారు. శివన్న గూడెం రిజర్వాయర్ నుంచి సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలతో పాటు మల్కాపురంలోని



ఇండస్ట్రియల్ పార్కు తాగునీటి అవసరాలు తీర్చడానికి సుమారు 1200 కోట్ల రూపాయలతో సిద్ధం చేసిన ప్రణాళికలపై చర్చించారు. శివన్నగూడెం రిజర్వాయర్ పనులు ఇప్పటికే 80 శాతం పూర్తి చేసిన దానికి నీటిని తీసుకువచ్చే కాలువల కు సర్వే చేయలేదు. వెంటనే ఈ కాలువల కు సర్వే చేసి డి పి ఆర్ ను సిద్ధం చేయాలని ఇంజనీర్లకు సూచించారు. వర్షాకాలంలో మూసీ నదిలోకి వృధాగా వెళుతున్న జలాలను చిన్న మూసి వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ను ఏర్పాటు చేస్తే చౌటుప్పల్ లోని కొన్ని గ్రామాలకు సాగునీటిని అందించడానికి అవకాశముందని ఇంజనీర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సర్వే చేసి డీపీఆర్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ఇంజనీర్లు మాల్ ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి, మర్రిగూడెం మండల ఈ ఈ రాములు, చండూరు మండల డి ఈ కాశీం లతోపాటు రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు శ్యాంప్రసాద్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సత్తిరెడ్డి లు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

**సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శ**

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి) : తెలంగాణలో జరిగిన సాయుధ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరిస్తున్నదని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శించారు. రాష్ట్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మాజీ దిగవంగత ఎంపీ ధర్మ బిక్షం, దొడ్డి కొమరయ్య ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రానికి చెందిన ఎడ్ల ఆశాలు స్మారక స్థూపం వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి బిజెపికి ఎటువంటి సంబంధం లేదని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం మత పోరాటాలుగా



బిజెపి వక్రీకరిస్తున్నదని ఆరోపించారు. ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం రజాకార్ల నుంచి విముక్తి కోసం తెలంగాణ ప్రాంతంలో పెద్ద ఎత్తున సాయిధ పోరాటం జరిగిందన్నారు. రాచకొండ ప్రాంతంలోనూ గెరిల్లా యుద్ధం జరిగిందని వివరించారు. ఈ ప్రాంతంలో కృష్ణమూర్తి, గుత్త సీతారాం రెడ్డి లను కాల్చి చంపారని గుర్తు చేశారు. నిజాం సర్కారు సాగించిన రక్తదాహంలో ఎందరో పోరాట యోధులు అమరులైనారని గుర్తు చేశారు. ఈ పోరాటంలో తెలంగాణ ప్రాంతం విముక్తి పొందిందన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో ముద్రించాలని ప్రభుత్వాన్ని కోరారు. ట్యాంకు బండిపై




నాడు పోరాడిన మహనీయుల విగ్రహాలను ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విలీన దినంగా పాటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . కార్యక్రమాలలో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య యాదవ్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కే శ్రీనివాస్, కలకొండ సంజీవ, చిలివేరు అంజయ్య, నాయకులు దేసిడి నరేందర్ రెడ్డి ,పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, మంచాల జంగయ్య, మంచాల సైదులు, గుండు నరసింహ, పందుల యాదగిరి, బైకని రాజు, కొండూరు స్వామి, ఎర్రోళ్ల లింగస్వామి, సింగపంగ రమేష్, మారయ్య, అంజయ్య, గాలయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం ప్రభుత్వమే నిర్వహించాలి: బిజెపి మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్

ఆలేరు సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని



ప్రభుత్వమే అధికారికంగా జరపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని రహదారి బంగ్లా లో బిజెపి ఆలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి బిజెపి మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17 ను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యావత్ భారతదేశానికి ఆగష్టు 15 ,1947 లో స్వాతంత్ర్యం వస్తె మన తెలంగాణలో అనాడు రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ సెప్టెంబర్ 17,1948 స్వాతంత్రం వచ్చిన సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకుంటామని అలాంటి విమోచన దినోత్సవాన్ని కొంతమంది ఓటు రాజకీయం చేస్తూ విమోచన దినోత్సవాన్ని కనుమరుగు చేస్తున్నారని, ప్రభుత్వము ఏర్పడితే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా చేస్తామని చెప్పి అధికారం రాగానే మాట తప్పిందని అన్నారు. సెప్టెంబర్ 17 న తెలంగాణా విమోచన దినోత్సవంతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సేవ పక్షం కర్యశాలలు నిర్వహించి ప్రతి మండల, పట్టణ కేంద్రాలలో జాతీయ జండా ను ఎగురవేసి విమోచన దినోత్సవ ఖ్యాతిని తెలిసేలా చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం,జిల్లా ఉ పాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య,జిల్లా కార్యదర్శి కామటికారి కృష్ణ, జిల్లా కోశాధికారి సోమ నరసయ్య జిల్లా మూర్చాల అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి,జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి ఆలేరు పట్టణ మరియు మండల అధ్యక్షులు



నంద.గంగేష్, పూజారి కుమార స్వామి గౌడ్ , పట్టణ జనరల్ సెక్రెటరీ సుంకరి సృజన్ కుమార్ గౌడ్, ఎలాగల వెంకటేష్ , కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు పూల హనుమంతు, సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ కంతుల శంకర్, పట్టణ కన్వీనర్ అయిలీ సందీప్ గౌడ్ పట్టణ కోకన్వీనర్ పరమణి స్వామి, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్, బందెల.సుభాష్, బదుగు జాంగిర్, కళ్లెం రాజు గౌడ్ బైరి.మహేందర్ గౌడ్, సముద్రాల శ్రీనివాస్ శేషత్వం అమరేందర్ జాలపు.సురేందర్ రెడ్డి కళ్లెం రాజు, ద్వారపు.రమణ, సుక్క.రాజు, సోమిశెట్టి మహేందర్ టి.స్వామి, మైదం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా కందుల నర్సింగ్ రావ్ నియామకం

ఆలేరు సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి): ఎమ్మార్పీఎస్ ఆలేరు మండల నూతన కన్వీనర్ గా మంతపురి గ్రామానికి చెందిన కందుల నర్సింగ్ రావ్ మాదిగను ఎమ్మార్పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంఛార్జి బిర్రు



మహేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ లు నియమించి, నర్సింగ్ రావ్ కి నియామాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కందుల నర్సింగ్ రావ్ మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఇచ్చిన బాధ్యత ప్రకారం గ్రామ గ్రామాన ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పిఎస్ ను బలోపేతం చేస్తానని నియమించిన నాయకులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## మిలాద్ ఉన్ నబి సందర్భంగా నిర్వహించే మహిళా అవగాహన సదస్సు కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి,సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పుర మసీదు,వద్ద జలీల్ పుర మజీద్ కమిటీ ఆధ్వ ర్యంలో ఈనెల 18 గురువారం నాడు భువనగిరి పట్టణంలోని ఏ ఆర్,గార్డెన్ ఫంక్షన్ హాల్ ఖాజీ



మహోల్ల లో మధ్యాహ్నం 1 గంటలకు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నిర్వహించే మహిళా అవగాహన సదస్సు కార్యక్రమం,పోస్టర్ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి చేతులు మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మహమ్మద్,ప్రవక్త జీవిత చరిత్ర మరియు వారి సూత్రాలను మహిళలకు తెలియపర చడానికి మహిళా సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ఎండి వలీ బాబా ఎండీ సుజావుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా స్కాలర్స్,పాల్గొని మొహమ్మద్ ప్రవక్త బోధనలు ఇస్లాం,మతం మహిళలకు కల్పిస్తున్న హక్కుల గురించి వివరంగా తెలియపరుస్తారని వారు అన్నారు భువనగిరి పట్టణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయవల సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సలహాదారుడు అబ్దుల్ మతిన్,ఉస్మాన్ చౌదరి, సహాయ కార్యదర్శి అబ్దుల్ గఫ్ఫార్ చౌదరి,కమిటీ సభ్యులు రహీమ్,ఫసి మౌలానా షోయిబ్ ఉర్ రహమాన్,తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పాఠశాల పూర్వ విద్యార్థుల దాతృత్వం

**క్యాన్సర్ బాధిత స్నేహితునికి రూ 5,11,000ల సాయం**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సరస్వతి



విద్యా నిలయం 1985 – 86 బ్యాచ్ పూర్వ విద్యార్థులు క్యాన్సర్ తో బాధపడుతున్న మిత్రుడికి అండగా నిలిచి సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చారు. 40 సంవత్సరాల తర్వాత ఇటీవల కలుసుకున్న ఆనాటి పూర్వ విద్యార్థులంతా ఆనందంగా ఆడి పాడి ఉత్సాహంగా గడిపారు. అంతలోనే తమ స్నేహితుడు బోనగిరి శ్రీనివాస్ కష్టాల్లో ఉన్నాడని క్యాన్సర్ తో సంవత్సరకాలంగా బాధపడుతున్నాడని తెలుసుకొన్నారు. విషయం వారి దృష్టికి వచ్చిన మూడు రోజుల్లోనే ఇండియాతో పాటు అమెరికాలో స్థిరపడిన స్నేహితులంతా కలసి బాధిత స్నేహితుడికి అండగా నిలిచేందుకు రూ 5,11, 000 ల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ దాతృత్వం చాటుకున్నారు. స్నేహితుని కలసి పరామర్శించి ఆర్థిక సహాయం అందించి త్వరగా కోలుకోవాలని ఇంకా తమ వంతు సహాయం ఏదైనా చేస్తామని ధైర్యం చెప్పి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు జి.రమేష్, ఏ.అంజు,ఏ.కృపాకర్,జి.కేశవ్,కె.సురేందర్ రెడ్డి,వి.భరద్వాజ్.ఎన్ పి పి.సురేష్,పి. శ్రీనివాస్,కెనావ్. ప్రకాష్,కె. శ్రీనివాస్, టి.రమేష్,జి.వీరాస్వామి, వి.శ్రీనివాస్,ఆర్. రఘు,టి.రామకృష్ణ, టి.శ్యామ్ ప్రసాద్,ఎన్.రవిచంద్ర, జి. సురేషరెడ్డి, రాజశేఖర్,ఎం.అనిత, కె. నివేధిత, వి. పద్మ, జి. సవిత, రమాదేవి, కవిత, శ్రీలత, శోభ, సుచరిత. శుభ, ఎన్ ఆర్ ఐ మిత్రులు సిహెచ్.రమేష్,వి. జగన్, పి.శ్రీనివాస్, పి.వెంకటరమణారెడ్డి, వి.శ్రీకాంత్,టి.సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోర్తాడ్‌లో బుజ్జతారకం తొమ్మిదవ వర్ధంతి



**మోర్తాడ్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద డిఎస్ఎస్ ఆధ్వర్యంలో దళిత బహుజన శిఖరముబుజ్జతారకము 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల డిఎస్ఎస్ అధ్యక్షులు రాజారాం మాట్లాడుతూ ఉమ్మడి హైకోర్టు సీనియర్ కౌన్సిలర్ రచయిత కవి బహు ముఖ ప్రజ్ఞాశాలి బహుజన సూర్యుడు పోరాట యోధుడు కారంచేడు చుండూరు పోరాటాన్ని ఉధృతం చేసి ఐక్యం చేసిన గొప్ప పోరాట యోధుడుని నిజాంబాద్ జిల్లాలో 1972 లో అంబేద్కర్ సంఘాల స్థాపించిన బొజ్జతారకం మహానీయుడు పోరాటం త్యాగమని మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎంగంగాధర్ బి సాగర్ కార్యదర్శి బి సదానంద్ ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మంపల్లిలో అంగన్వాడీ టీచర్స్‌కు మూడు రోజుల శిక్షణ





**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 16,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం రోజున పోషణ బి, పడయీ బి అనే దాని మీద అంగన్వాడీ టీచర్ లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ను తహసీల్దార్ ప్రసాద్, ఐకేపీ కిరణ్ ఐసీడీఎస్ సీడీపీఓ స్వర్ణ లత లు జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమం ప్రారంభించరు. మూడు రోజు ల శిక్షణ కు కమ్మర్ పల్లి, ఎర్గట్ల, మోర్తాడ్ మండలాల కు చెందిన అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు. ఈ శిక్షణ లో ఆరు సంవత్సరాల పిల్లల కు మెద శక్తీ, ఎదుగుదల, మానసిక, శారీరక, చురుకుదనం వాటిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం నకు ఏ సీడీపీఓ జ్ఞానేశ్వరి, సూపర్ వైజర్ గంగ హంస, మంజుల, అంగన్వాడీ యూనియన్ నాయకులు దేవగంగు, యమున, మంజుల, టీచర్ లు పాల్గొన్నారు.

# వెల్ నెస్ హాస్పిటల్స్ సౌజన్యంతో 100 హెల్మెట్లను పంపిణి చేసిన సిపి










**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 16 (ప్రజా జ్యోతి)** నిజామబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్ నెస్ హాస్పిటల్స్, ఆధ్వర్యంలో 100 హెల్మెట్లను వెల్ నెస్ హాస్పిటల్ సిబ్బందికి, పోలీసు సిబ్బందికి, వాహనదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతు.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి తమ వాహనాలను నడపాలని పేర్కొన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురి అయినప్పుడు ముఖ్యంగా హెల్మెట్ లేనందున తలకు బలమైన గాయాలై చనిపోతున్నారని, అందువలన ద్విచక్ర వాహన దారులు అనుకొని ప్రమాదానికి గురైనప్పుడు తమ ప్రాణాలను రక్షించుకోవడానికి హెల్మెట్ ఉపయోగపడుతుందన్నారు. వారి యొక్క కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించిన తర్వాతనే, ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ నెస్ హాస్పిటల్ యాజమాన్యం తాళ్ల సుమన్ గౌడ్, బొదు అశోక్ లు వెల్నెస్ హాస్పిటల్స్ సిబ్బందితో పాటు ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆర్ఐ వినోద్, ఎస్ఐ వంశీకృష్ణ, సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

# మరోసారి అధ్యక్షులుగా ఎన్నికైన మాదరి గంగారాం




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ):సెప్టెంబర్ 16** ఇందల్వాయి మండల కేంద్రంలోని సిఐటియు నూతన మండల కమిటీని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాదరి గంగారం, మాట్లాడుతూ మరోసారి నాపై ఉంచిన నమ్మకాన్ని నేను వమ్ము చేయనని. ఎవరికి ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి వారికి తోడుగా నీడగా నిలబడతానని మేధారి గంగారం అన్నారు ఈ కార్యవర్గ సభ్యుల్లో ఉపాధ్యక్షులు తలారి రాజు, కార్ల సంజీవ్, శంకరవ్వ, గంగామణి, కార్యదర్శిగా కే. రాజేష్ కుమార్, సహాయ కార్యదర్శిగా తిమ్మ జాడ అశోక్, కోశాధికారిగా బాణావత్ వినోద్ కుమార్, సలహాదారులుగా సున్నం నాగేష్, గోరుకంటి మల్లయ్య, పస్కె గంగారం, అక్కపల్లి ఆశన్న, లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకొచ్చినట్లయితే వారి సమస్యలు పరిష్కరించే విధంగా వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సభ్యులు, సఫాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కోతకు గురైన రోడ్డును బాగు చేసిన గ్రామ అభివృద్ధి కమిటీ



**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 16( ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం కొండాపూర్ నుండి కామారెడ్డి వెళ్లే మార్గంలో గత వారం కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కోతకు గురైంది. దీనితో కామారెడ్డి నుండి రామ్ రెడ్డి, రెడ్డి పేట, అన్నారం, కొండాపూర్, సిరికొండ మీదుగా భీంగల్ వెళ్లే బస్సులు రద్దయ్యాయి. వారం రోజులు గడుస్తున్న రోడ్డు పోయడానికి ప్రభుత్వ అధికారులు చూచి చూడనట్లు ఉ ఒడిపోవడంతో, మంగళవారం కొండాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కొండాపూర్ అటవీ ప్రాంతంలో నీటి ఉధృతకు కోతకు గురైన రోడ్డుకు మొరం పోసి బాగు చేశారు. బస్సులు రావడానికి పోవడానికి రోడ్డును బాగు చేసిన, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ పొడెద్ల రమేష్, వైస్ చైర్మన్ నర్సయ్య, సుభాష్, కళ్యాణ్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, దుర్గాయ వినోద్, తదితరులు ఉన్నారు.

# బషీరాబాద్ చెరువుకు నీటి విడుదల

– పెరుగనున్న భూగర్భ జలాలు



**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 16,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గ్రామము లోని చెరువు నింపడానికి హనుమంత్ రెడ్డి ఎత్తిపోతల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు విడుదల చేశారు. చెరువులో నీరు నింపడం వల్ల భూగ ర్భ జలాలు పెరుగుతాయి. పంటలకు పశువులకు ఇబ్బందులు ఉండవని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు . నీటి విడుదల కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ కు గ్రామస్తులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు శిక్షణ తరగతులు

**బాల్కొండ ఆర్ సి సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** ఐసిడిఎస్ ప్రాజెక్టు భీంగల్ వారి ఆధ్వర్యంలో పోషన్ బీ పడాయి బీ శిక్షణ తరగతులు మూడు రోజులు అనగా 16/ 9/ 2023 నుండి 18/ 9/ 2023 వరకు ముచ్చుకూరు రైతు వేదికలో భీంగల్,వేల్పూర్ మండలాలలోని టీచర్స్ కి నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా సిడిపిఓ స్వర్ణలత మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు పోషణ మరియు చదువు అవసరం దీనిలో భాగంగానే బాల్యారంభ దశ, విద్యా మరియు అభివృద్ధి కి మన వంతుగా మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలకు పౌష్టికాహారము,విద్యా మరియు శారీరకంగా మానసికంగా సామాజికంగా ఎదగడానికి ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించడం గురించి, ఎస్ ఎస్ ఎఫ్ పిడిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ గోపాల కృష్ణ ,ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ప్రశాంత్ ఆన్లైన్ వర్క్ గురించి టీచర్లకు అవగాహన కల్పించడం జరిగింది. మాస్టర్ ట్రైనర్స్ అయిన శారద, విజయ రాణి సూపర్వైజర్లు టీచర్లకు శిక్షణను అందించడం జరుగుతుంది.

### 7 హిల్స్ మల్టీస్పెషలిటీ

# హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం






**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బాన్సువాడ బాన్సువాడ మండలములోని మోగులన్ పల్లిలో 7 హిల్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాస్పటల్ మేనేజ్మెంట్ డాక్టర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వైరల్ ఫీవర్ సోకే అవకాశాలు ఉన్నాయని, గ్రామాలు , తాండవాసులు ఇలాంటి వ్యాధులకు గురవుతున్నారని, వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ఉచిత శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న వారికి చికిత్స అందజేస్తామని తెలిపారు.

# ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



**ంబిబిపేట మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 16** బీబీపేట మండల కేంద్రంలో హైదరాబాదులో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్ ను బివిపేట మండల ఫోటోగ్రాఫర్స్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఫోటోగ్రాఫర్ తమ కలను అభివృద్ధి చేసుకుంటూ ఉత్తమమైన ఫోటోలు తీయాలని వారు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై ప్రభాకర్ మరియు పోలీస్ శాఖ సిబ్బంది కామారెడ్డి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు దేవునిపల్లి తిరుపతి బీబీపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుతారి వెంకటేష్, కార్యదర్శి సింగం మధు, క్యాషియర్ బేల స్వామి, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..

### భారత ప్రధాని నరేంద్ర మోడీ

# జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

– ప్రతి రక్తదాతకు హెల్మెట్ బహుమతి
– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రోజున భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా జీవన జ్యోతి సేవా సంఘం వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి బ్లడ్ సెంటర్ (కావేరి హెూటల్ పక్కన)లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,రక్త దానం చేసిన ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను,ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని హెల్మెట్ ను ప్రతి ఒక్కరు ధరించాలని ఉద్దేశంతో అందజేయడం జరుగుతుందని అన్నారు.భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అని వారి అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ శిబిరానికి విచ్చేసి రక్తదానం చేయాలని అన్నారు్.రక్తదానం చేయాలనుకున్నవారు మరిన్ని వివరాలకు 9492874006,8897349872 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

### గాంధారిలో బాధితులకు

# కలెక్టర్ చేతుల మీదుగా రిలీఫ్ కిట్ల పంపిణీ

– గుర్జల్, వంద్రికల్‌లో పర్యటన













**గాంధారి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం భారీ వర్షాల కారణంగా ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్న 65 మంది లబ్ధిదారులకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రిలీఫ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని బాధితులకు సహాయం అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల ప్రభావంతో ఇళ్లతో పాటు పంటలకు కూడా నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులకు తగిన సహాయంపై సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.వంద్రికల్ గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్ బ్రిడ్జ్ కల్వర్ట్‌ను పరిశీలించారు. గుర్జాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను తనిఖీ చేశారు.యుపిఎస్ పాఠశాలలో మిడ్ డే మీల్స్, 5వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్ లు పంపిణీ చేశారు.పాఠశాలలో మొక్కలు నాటటం మరియు వంటశాల పరిశీలన కూడా చేశారు. పిల్లలకు నాణ్యమైన వంట వాడకం, వంటశాల నీటిగా ఉంచే ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, తహసీల్దార్ రేణుక చౌహాన్, ప్రత్యేక అధికారి మురళి, డి ఎల్ పి ఓ సురేందర్, ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీ ఓ లక్ష్మీనారాయణ, హౌసింగ్ పీడీ, మండల స్థాయి అధికారులు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ఇండియన్ రెడ్ క్రాస్

# సొసైటీ ద్వారా వరద బాధితులకు సహాయం

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16. (ప్రజాజ్యోతి)** మంగళవారం జిల్లా కలెక్టర్ గాంధారి మండల కేంద్రంలోని రైతు వేదికలో వరద బాధితులు 67 మందికి దుప్పట్లు, బెడ్షీట్లు, చీరలు, దొవతులు, టవల్స్ తో కూడిన కిట్లను ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మరియు ఇతర ఆపద సమయంలో ఇండియన్ రేస్ కార్ రెడ్ క్రాస్ సొసైటీ సహాయం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇటీవల సంభవించిన భారీ వరదల ప్రభావానికి గురైన బాధితులను ఆదుకునేందుకు జిల్లాకు సహకారం అందించాలని కోరగా వెంటనే స్పందించి జిల్లాకు సుమారు 8 లక్షల రూపాయల విలువైన 400 దుస్తులు మరియు దుప్పట్ల తో కూడిన కిట్లను, దెబ్బతిన్న ఇండ్లను కప్పుకోవడానికి 100 టార్పాలిన్ కవర్లను అందజేశారని సహాయ సామాగ్రిని పంపించిన రెడ్క్రా సొసైటీ రాష్ట్ర శాఖకు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న మరియు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. నిన్న రాజంపేట,బిక్నూర్, బిబిపేట మరియు దోమకొండ మండలాల్లో సహాయ కిట్లను అందజేశామని ఈరోజు గాంధారి, ఎస్ ఎస్ నగర్, రామారెడ్డి మరియు పల్వంచ మండలాల్లో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### బీర్కూర్ సహకార

# సంఘం ఇన్చార్జి చైర్మన్ బాధ్యతల స్వీకారణ

**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ ప్రాథమిక సహకార సంఘం ఇన్చార్జి చైర్మన్ గా ఇంగు రాములు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సహకార సంఘం కార్యదర్శి విట్టల్ రాములకు ఉత్తర్వుల కాపీ అందజేసి సహకార సంఘం బాధ్యతలు అప్పగించారు. నూతనంగా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రాములకు ప్రజాపతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సహకార సంఘం సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, పోచారం భాస్కర్ రెడ్డి, రైతులు అందరి సహకారంతో సహకార సంఘాన్ని ఉత్తమ సహకార సంఘంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామరాములు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్, మాజి ఎంపీపీ రఘు, మాజీ ఎంపీటీసీ సందీప్, శశికాంత్, అంబలి బసవరాజ్పటేల్, గంగారం, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## విమోచన దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

– సెప్టెంబర్ 17 పండుగలా జరుపుకునే రోజు

బిజెపి రాష్ట్ర నాయకురాలు ఆకుల విజయ



**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు ఆకుల విజయ అన్నారు.మంగళవారం సిద్దిపేట బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పండగల జరుపుకునే రోజు అని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవం పైన బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.అధికారంలోకి వస్తే అధికారికంగా విమోచన దినోత్సవం జరుపుతామని చెప్పిన కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.కెసిఆర్ పాలన రజాకార్లను తలపించిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ కు తెలంగాణ విమోచన దినోత్సవం జరిపే దమ్ము లేదా అని నిలదీశారు.'ఆపరేషన్ పోలో' పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వంతో భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందన్నారు.నాటి హైదరాబాద్ సంస్థానంలో భాగమైన కర్ణాటక, మహారాష్ట్రలో కలిసిన జిల్లాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా విమోచన దినోత్సవాలు నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు.బిజెపి రాష్ట్రంలో అధికారంలో లేకున్నా విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో బిజెపి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవానికి దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరవుతారని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ పార్లమెంటరీ కన్వీనర్ చింత సంతోష్,గుండ్ల జనార్ధన్,కాసనగొట్టు సంతోష్,చెంది సత్యనారాయణ,జ్యోతి,కెమ్మసారం సంతోష్,గందె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



**నంగునూరు సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** సెప్టెంబర్ 19వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని జేపీ తండా మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్ అన్నారు మంగళవారం నాడు మండల పరిధిలోని జెపి తండా గ్రామంలో చలో హైదరాబాద్ లంబాడీల ఆత్మగౌరవ సభ పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 19వ తేదీన ఇంద్ర పార్క్ వద్ద జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభకు ప్రతి ఒక్కరు హాజరై లంబడి జాతి ఐక్యతను చాటుకుందామన్నారు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సభకు హాజరై సభను విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బద్దిపడగలో గ్రామసభ బహిష్కరణ



**నంగునూరు సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బద్దిపడగ గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించిన గ్రామసభను గ్రామస్తులు బహిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధిలైట్లు పారిశుద్ధ్యం వివిధ రకాల సమస్యలపై గ్రామ స్పెషల్ అధికారి గీతకు చెప్పుదామనుకుంటే గ్రామసభకు స్పెషల్ అధికారి గీత రానందున గ్రామంలో ఉండే సమస్యలు ఎవరికి చెప్పాలని గ్రామస్తులు ఆవేదనతో గ్రామసభను బహిష్కరించారు అలాగే గ్రామంలో విష జ్వరాలు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవడం లేదని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి విష జ్వరాలు గ్రామంలో రాకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధు యాదగిరి బాబు జీవన్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డికి శ్రద్ధాంజలి



**సిద్దిపేట రూరల్ , సెప్టెంబర్ 16 , (ప్రజాజ్యోతి) :** సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తుంగతుర్తి మండలం పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ ఏలేటి సోమిరెడ్డి మరణించిన దురదృష్టకర సంఘటనపై శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో, ఎంపిఓ శ్రీనివాసరావు మండల ప్రజా పరిషత్ కార్యాలయపు కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది సమక్షంలో నివాళులు అర్పించి మరణించిన అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు నిర్వహించారు. పాల్గొన్న వారు రెండు నిమిషాల మౌనం పాటిస్తూ విశేష గౌరవంగా శ్రద్ధాంజలి ఘటించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పూజల హరికృష్ణ



**సిద్ధిపేట అర్బన్ సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మాంతరావు తో కలిసి మంగళవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు పూజల హరికృష్ణ తెలిపారు. సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో గత కొంత కాలంగా జరుగుతున్న పరిణామాలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. సీఎం రేవంత్ స్పందిస్తూ పార్టీలో అంతర్గత విభేదాలపై పార్టీ చూసుకుంటుందని అవేమీ పట్టించుకోవద్దని అండగా తాను నిలబడతానని చెప్పారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన స్ఫూర్తితో పార్టీ బలోపేతం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

## కొండ ముచ్చులను తరమండి ప్రజల ప్రాణాలను కాపాడండి





**జహీరాబాద్, సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి న్యూస్ )**పట్టణంలో మంగళవారం రోజు జహీరాబాద్ పట్టణంలో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుండి జహీరాబాద్ పట్టణంలో శివాలయం వద్ద అడ్డగా మార్చుకుంటూ రాంనగర్ , గాంధీనగర్, గుల్షానగర్, శాంతినగర్ , హౌసింగ్ బోర్డ్ కాలనీ, సంతోషిమాత మందిర్ కాలనీ, బాగారెడ్డి పల్లి మరియు తదితర ప్రాంతాలలో కొండముచ్చులు తిరుతు ప్రజల పై దాడి చేస్తున్నాయి. ఇట్టి విషయం ఫారెస్టు అధికారులను కలిసి వారికి ఫిర్యాదు చేయడం జరిగింది. అధికారులు వెంటనే స్పందించి గాయాలు పడ్డ ప్రజల వద్దకు వెళ్లి తనదైన శైలిలో పరిష్కారం చేస్తామని అలాగే జిల్లా స్పెషల్ ఆఫీసర్లకు కలిసి వెంటనే ఫోర్స్ తెప్పించి కొండముచ్చులను తరుముతామని జహీరాబాద్ పరిధి అటవీశాఖ అధికారులు కృష్ణమ్మ, భాస్కర్లు అన్నారు.ఈ కార్యక్రమంలో జాగో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్, మాదినం శివప్రసాద్, ప్యార్ల దశరథ్, మహమ్మద్ ఫషి, కాలనీ వాసులు తుల్జారాం, ఎల్లయ్య, బెతాల్, నరేష్ చారి, శ్రీనివాస్, ఉదయ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

– జక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ కొత్త బాధ్యులు నియామకం



**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ప్రతి కార్యకర్త లక్ష్యమని నారాయణరావు పేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బర్మా రామచంద్రం అన్నారు. నారాయణరావుపేట మండలంలోని జక్కాపూర్ గ్రామంలో నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా మాట్ల రాజు, ఉపాధ్యక్షుడిగా పల్లె ప్రశాంత్ బాధ్యతలు స్వీకరించారు.మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బర్మా రామచంద్రము, డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ నియామక పత్రాలను అందజేసి, కొత్త బాధ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పూజల హరికృష్ణ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు గ్రామస్థాయికి చేరి ప్రజలు ఆనందంగా ఉన్నారని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పండగ వాతావరణం సృష్టించిందని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఇస్తామని, ఖాళీగా ఉన్న పదవులను త్వరలో భర్తీ చేసి ఎన్నికల ప్రణాళిక సిద్ధం చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల అశోక్, బిసి సెల్ జిల్లా నాయకులు తీగల భాస్కర్, మైనారిటీ గ్రామ అధ్యక్షుడు ఎండీ ఇబ్రహీం, ఎస్సి సెల్ గ్రామ అధ్యక్షుడు చుంచు కనకయ్య, మాజీ గ్రామ అధ్యక్షుడు జక్కుల కనకయ్య, యువ కాంగ్రెస్ నాయకుడు గుండెల్లి వేణు, అబ్బిడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సా గౌడ్ అరెస్టుతో ఉద్రిక్తమైన గౌడ హక్కుల పోరాట సమితి

– అక్రమ అరెస్టు చేస్తే ఉరుకొము అంటున్న గౌడ సంఘాలు



**కొమురవెల్లి, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):**గౌడ నాయకులు, కులహక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సా గౌడ్ ను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేయడంపై గౌడ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ అక్రమ అరెస్టును గౌడ జన హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండించింది. సంఘటనపై స్పందించిన సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వచ్చిమడ్ల స్వామి గౌడ్ మాట్లాడుతూ %-% "గౌడ్ ల ఐక్యత, హక్కుల కోసం కృషి చేస్తున్న నాయకులను అరెస్ట్ చేయడం సరి కాదు అంగీకారానికి అందదు. ఎన్ని అక్రమ అరెస్టులు జరిగినా గౌడ్ ల హక్కుల కోసం పోరాటం ఆగదు. పోలీసుల వైఖరి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉంది" అని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై విలేజ్ డెవలప్మెంట్ కమిటీ గౌడ కులస్తుల పై దాడి జరిపిన ఘటనపై నర్సా గౌడ్ స్పందించారని, దాంతో ఆయనను నిర్మల్ జిల్లా కేంద్రంలోని అర్ధ రాత్రి 10 మంది పోలీసు బృందం ముప్పుతిప్పలు పెట్టి అరెస్టు చేశారని అన్నారు ఈ ఘటనపై రాష్ట్ర కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ %-% "విలేజ్ డెవలప్మెంట్ కమిటీపై చర్యలు తీసుకోకుండా, అన్యాయం జరిగిన విషయాన్ని వెలుగులోకి తెచ్చిన నాయకులను వేధించడం సరైంది కాదు. పోలీసులు తమ వైఖరిని మార్చుకోవాలని నిర్మల్ టౌన్ సిఐపై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింహులు, మండల యూత్ అధ్యక్షులు రమేష్ గౌడ్, జిల్లా నాయకులు ఐలేని గౌడ్, బాను గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి

– బ్లూ కోల్ట్స్ డ్యూటీ ప్రారంభించిన సీపీ – డ్రగ్స్ పై అవగాహన కల్పించాలి –పోలీస్ కమిషనర్ అనురాధ





**సిద్దిపేట, సెప్టెంబర్ 16 ,(ప్రజాజ్యోతి):** సిద్దిపేట పోలీస్ కమిషనర్ పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, సూచించారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్, ఏసీపీ కార్యాలయాలను సందర్శించారు. కమిషనర్ స్టేషన్ పరిసరాలు, సీజ్ చేసిన వాహనాలు, రిసెప్షన్ రికార్డులు, రైటర్ రూమ్, సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. సిబ్బందితో మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు.జిల్లాలో నూతనంగా మహిళా సిబ్బందితో ఏర్పాటు చేసిన బ్లూ కోల్ట్స్ డ్యూటీని కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రజల కోసం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైర్ ను ప్రారంభించారు.పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు పోలీసులకు సహకరించాలని సూచించారు. సీజ్ వాహనాలను సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని ఇన్స్పెక్టర్ ఉపేందర్‌కు ఆదేశాలు ఇచ్చారు.గ్రామాలకు కేటాయించిన వీపిఓలు తరచుగా గ్రామాలను సందర్శించి ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించాలని సూచించారు.ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్, ఇసుక, జూదం, పిడిఎస్ రైస్ అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచి తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రమాదకర ప్రదేశాల్లో ఆర్ %డ% బి అధికారుల సహకారంతో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సిబ్బంది ఆరోగ్యం కాపాడుకోవాలని, వాకింగ్, రన్నింగ్, యోగా అలవాటు చేసుకోవాలని సూచించారు. ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించిన కమిషనర్ రికార్డులు, క్రైమ్ ఫైల్స్ పరిశీలించారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో విచారణ త్వరగా పూర్తి చేయాలని ఏసీపీకి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, రూరల్ సిఐ శ్రీను, ఎస్ఐలు ఆసిఫ్, శ్రీనివాస్, ఏఎస్ఐలు ముత్యం, యాస్మిన్ పాషా, రామయ్య, సీసీ నితిన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విలీనోత్సవమే వీరులకు వీర దండలు రచరికం రద్దు కై పోరాటం





**జహీరాబాద్, సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణము లోని సీపీఐ కార్యాలయం లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాలు నిర్వహించడం జరిగింది. సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు అధ్యక్షతన సమావేశం నిర్వహించాడాం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలలొద్దిన్ హాజరై ఆయన ప్రసంగిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయూద పోరాట వారోత్సవాలు సెప్టెంబర్ పద కొండవ తేదీ నుండి పదిగెడవ తేదీ వరకు రాష్టం అంతటా తెలంగా సాయూదా పోరాట వారోత్సవాలు జరుపు తున్నామని సెప్టెంబర్ పడిగెడవ తేదీన హైదరాబాద్ లోని రవి నారాయణరెడ్డి ఆడిటోరియంలో ముగింపు బహిరంగా సబ నిర్వయించడం జరుగుతుందని ఆయన అన్నారు. నిజాం ప్రభుత్వా నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువుల అనుచి వేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మాతృ బాషా కోసం భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి మట్టి మనిషులు చేసిన తిరుగుబతి దిక్కర సరం బంఛాన్ దొర కళ్ళు మొక్కుతా అన్న వెట్టి మనిషి దొర ఎందరోని దొరతనం ఎందరో అంటూ బందుకులు పట్టీన కమ్యూనిస్టులు మాది హైదరాబాద్ సంస్థాన రాజుముస్లిమ్ అయినప్పటికీ జమీందారులు జాగీర్దారులు భూస్వాములు దాదాపు తొంభై శాతం హిందువులే నిజం నవాబుకు గులములుగా వ్యవవరించడమే గాక అనేక మందిని ఉచ కోత కోయడం మహిళలను వివస్త్రాలుగా చేసి ఊరేగింపులు చేయడం బతుకమ్మలు ఆడించడం క్రూరమైన నేరాలు చేసి జమీం దారులు దేశ్ ముఖ్ లలో వున్నారు అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటములో పాల్గొన్నకమ్యూనిస్టు పార్టీ యోధులను అప్పటి కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారత కమ్యూనిస్టు పార్టీ డిప్యూటి ప్రధాన కార్యదర్శిగా ఉన్న నల్లమల్ల గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో స్ట్రింగ్ కమిటీ ఎరుపాటు చేయడం జరిగింది అని అన్నారు. సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన త్రిమూర్తులు రవి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముఖ్దూమ్ మొయినోద్దీన్ ల విగ్రహాలు ట్యాంక్ బ్యాండ్ పై ఒకే చోట ఎరుపాటు చెయ్యాలి దొడ్డి కొమురయ్య షేక్ బందగి.బోమం ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ, లాంటి వీరుల విగ్రహాలను ముఖ్య కూడలిలో ఎరుపాటు చెయ్యాలని ఆయన అన్నారు. కార్యక్రమములో కె.రాజు సెంట్రింగ్ మెస్త్రీ యూనియన్ డివిజన్ అధ్యక్షులు తప్పి మెస్త్రీ డివిజన్ కార్యదర్శి సుధాకర్, తముజిమ్ ఏ ఇన్సఫ్ జిల్లా అధ్యక్షులు అశ్వక్ ఉ సేన్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆఫ్జల్, అజారోద్దీన్, పార్టీ నాయకులు విశ్వనాత్, పూజ, కళావతి, అమృతమ్మ, అణితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఇద్దరి కార్మికుల పరిస్థితి విషమం

– పట్టణ సమీపంలోని సీతారాంపూర్ గేటు వద్ద ఘటన

– విద్యుత్ కార్మికులను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** విద్యుత్ మరమ్మత్తులు చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై ఇద్దరీ కార్మికుల పరిస్థితి విషమంగా మారిన ఘటన సోమవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని సీతారాంపూర్ గేటు, అగ్నిమాపక కేంద్రం వద్ద చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మెదక్ జిల్లా చిలిప్ చెడు మండలం గౌతపూర్ గన్యతాండ గ్రామపంచాయతీ ముల్లక్క చెరువు తండాకు చెందిన కేతావత్ అనిల్ (21) కౌడిపల్లి మండలం కొత్తచెరువు తాండకు చెందిన దేవసోత్ సంతోష్ (20) ప్రైవేట్ కాంట్రాక్టర్ వద్ద విద్యుత్ పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నర్సాపూర్ సమీపంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద విద్యుత్ మరమ్మతులు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఇరువురు విద్యుత్ ఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు హుటాహుటిన నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్య చికిత్స కొరకు సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిందిగా సూచించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆస్పత్రికి చేరుకుని ఇరువురిని పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందేలా అక్కడి వైద్యులతో మాట్లాడి అంబులెన్స్ సహాయంతో సంగారెడ్డికి తరలించారు.

## వినయం విధేయత సత్ప్రవర్తన నేర్పేది స్థలం కళాశాల.. విద్యార్థులకు వెల్కం పార్టీలో కల్హేర్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి




**కల్హే ర్. 16. సెప్టెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన లో కల్హే ర్ పదవ తరగతి పూర్తి చేసుకుని నూతన ఉరవడులకు కేంద్రవిందువైన కళాశాల వచ్చిన విద్యార్థులతో సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు వెల్కం పార్టీ స్వాగతం పలికిన సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ మధుసూదన్ రెడ్డి ,కల్హేర్ గ్రామం నందు మొదటి సంవత్సరం విద్యార్థుల కు వెల్కమ్ పార్టీ లో భాగం గా యస్ ఐ మధుసూదన్ రెడ్డి పాల్గొని పలు విషయాలు వెల్లడించారు ఇంటర్మీడియట్ అనేది యువత చెడు అలవాట్లు కి ,ఆకర్షణ కి తేడా తెలియని వయసు అని,యువత చెడు మార్గము లో కాకుంట మంచి మార్గం వైపు వెళ్ళాలి అని చెప్పడం జరిగింది లెక్చరర్స్ చెప్పే సబ్జెక్టు లను ఎప్పటి కి అప్పుడు నేర్చుకొని ,అర్థం కాని వాటిని వెంటనే ఆడి తెలుసుకోవాలి అని చెప్పడం జరిగింది కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపల్ విజయ్ రావు గారు మరియు లెక్చరర్స్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పక్కదారి పడుతున్న సబ్సిడీ గ్యాస్

**- వ్యాపార సముదాయాలలో వంట గ్యాస్ సిలిండర్లు**
**- పట్టించుకోని అధికారులు**



**తాండూరు సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గృహ వినియోగదారులకు సరఫరా చేస్తున్న సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్‌లు పక్కదారి పడుతున్నాయి. గృహావసరాల కోసం వినియోగించే డొమెస్టిక్ సిలిండర్లు హోటల్ నిర్వాహకులు దర్జాగా వాడుకుంటున్న పట్టించుకునే నాధుడే లేదు. నిబంధనలకు విరుద్ధంగా సబ్సిడీ గ్యాస్ సిలిండలను వినియోగిస్తున్నారు. తాండూర్ లో మూడు గ్యాస్ ఏజెన్సీలు ఉండగా ఎవరికి వారే యమునా తీరు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో పేద కుటుంబాలకు అందవలసిన సబ్సిడీ గ్యాస్‌ను అధిక ధరలకు అక్రమంగా విక్రయిస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీ లు సబ్సిడీ సిలిండర్లను హోటల్, ధాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు,టీ పాయింట్‌లకు సరఫరా చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ గ్యాస్‌ను వ్యాపారస్థులకు విక్రయించడం పట్ల వంట గ్యాస్ కొరత ఏర్పడుతుందని వినియోగదారులు వాపోతున్నారు. చిన్న, పెద్ద వ్యాపారులకు కొన్ని సంవత్సరాల నుండి డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి.

## అక్రమ నిర్మాణాలను తొలగించాలి

**- సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 లో వున్న స్థలం కబ్జా చేసి నిర్మించిన రెండు విల్లల అక్రమ నిర్మాణాల పై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్లోని ప్రజా వానిలో పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ -3 బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 ను కబ్జా చేసి సర్వే నెంబర్ - 274 లో పత్రాలతో పర్మిషన్ను తీసుకొని అక్రమ నిర్మాణలను చేపడుతున్నారు. అని అన్నారు. నిజాంపేట్లో ప్రవేటు స్థలం పత్రాలు చూపెడుతూ ప్రభుత్వ స్థలలను కబ్జా చేయడం సర్వ సాధారణంగా మారింది అని అన్నారు. బాచుపల్లి తహసీల్దార్ ఫుల్ సింగ్ , రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను చందర్ మున్సిపల్ కమిషనర్ షబ్బీర్ అలీ గారికి టౌన్ ప్లానింగ్ సరిత గారికి అనేక సార్లు పిర్యాదు చేయడం జరిగింది. అని అన్నారు.అటి కబ్జా దారులకు స్థానిక అధికారులే సహకరిస్తున్నారు అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు అని అన్నారు. కనుక వెంటనే పై కబ్జా, అక్రమ నిర్మాణాలు తొలిగించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హేచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశి.యాదయ్య, పీ.దాస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## జేపీ దర్గాలో బారి ర్యాలి..!
## ప్రపంచ శాంతి కోసమే ర్యాలి




**నందిగామ, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):** ఆవాజ్దో హామ్ ఏక్ హై..! అంటూ ముస్లింలంతా ముందుకు కదిలారు. దర్గాలో బారి ర్యాలి నిర్వహించి ఐక్యత పథాన్ని చాటారు. ప్రపంచ శాంతి కోసమే ఈ ర్యాలి అని ముస్లిం పండితులు ఉద్ఘాటించారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా కొత్తూర్ మండలంలోని ఇన్ముల్ నర్వ గ్రామం నుండి ప్రారంభించిన ఈ ర్యాలి హజరత్ జగంగీర్ పీర్ దర్గాలో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై ర్యాలిలో పాల్గొని, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నందిగామ కొత్తూర్ సీఐ లు ప్రసాద్, నర్సింగ్ రావు, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్. ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షీ టీం పనితీరు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు**






**దోమ సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** దోమ పోలిస్ స్టేషన్ పరిధిలోని దిర్సంపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు సమక్షంలో సోమవారం విద్యార్థులకు షీ టీం పనితీరు, ఆన్ లైన్ మోసాలు, 1930, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జీ నర్సింహులు మాట్లాడుతూ బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని, పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాం దోళనలకు గురిచేసినా,వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జీ నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100 డైయల్ షీటీం నం-181, సీసీ కెమెరాలు,బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్,మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం.1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూప్ సింగ్, ఉపాధ్యాయు బృందం, విద్యార్థులు, విద్యార్థినులు మరియు షీ టీం సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవ అవగాహన కార్యక్రమం



**తాడిబోయిన రామస్వామి**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలనందు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆచార్య జి.కిషోర్ కుమార్ (సెంటర్ ఫర్ ఎర్త్, ఎట్ మాస్ ఫియర్ సైన్సెస్ మరియు ఓషియన్, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ) విచ్చేసి విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...సూర్యుని నుండి వెలువడే అతినీలలోహిత కిరణాల నుండి భూమిని కాపాడేది ఓజోన్ పొర.భూమిపై సకల జీవరాసులకు ప్రాణలను కాపాడుతున్నది కూడా ఓజోన్ పొరే. ఓజోన్ పొర అంటార్కిటికా ప్రాంతంలో దెబ్బతినడాన్ని 1975 సంవత్సరములోనే శాస్త్రజ్ఞులు గుర్తించారు.అది నానాటికి పలుచనవుతూ 1987 నాటికి తీవ్రంగా దెబ్బతినింది. అభివృద్ధి పేరుతో మనుషులు చేసే చర్యల వలన ఉత్పత్తి అవుతున్న ప్రమాదకర వాయువులు,రసాయనాలు,పకృతి వనరులు దుర్వినియోగం కూడా ఓజోన్ దెబ్బతినడానికి కారణాలు.ఓజోనును రక్షించుకునేందుకు ప్రపంచ దేశాలన్నీ సెప్టెంబరు 16 నాడు ప్రపంచ వ్యాప్తంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం భూమిపై ఉన్న సకల జీవరాసులకు కవచంగా ఉన్న ఓజోను పొరకు ఏర్పడిన నష్టాల గురించి ప్రజలకు వివరించి నష్ట నివారణ చర్యలు చేపట్టడమే అని అన్నారు. ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న వివిధ రకాల ఉత్పత్తులను వాడకుండా చేసేందుకు, చూసేందుకు, ఆచరించేందుకు ప్రపంచ దేశాల మధ్య మాంట్రియల్ ప్రోటోకాల్ అనే ఒప్పందం సెప్టెంబరు 16న 1987 సంవత్సరములో కుదిరింది. ఐక్యరాజ్యసమితి వారు 1994లో రెజెల్యూషన్ పాస్ చేసి 1995 సెప్టెంబరు 16వ తేదీ నుండి ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం ఫ్రమ్ సైన్స్ టు గ్లోబల్ యాక్షన్. ఓజోన్ పొర భూమియొక్క స్ట్రాటో ఆవరణలో ఉంటుంది. ఇది సూర్యుని యొక్క అతినీలలోహిత కిరణాలను గ్రహిస్తుంది.ఓజోన్ ప్రధానంగా వాతావరణంలో రెండు పొరలుగా ఉంటుంది. 1.భూమికి దగ్గరగా సుమారు రెండు అడుగుల ఎత్తులో ట్రోఫోస్ఫెరిక్ ఓజోన్.ఇది కాలుష్య కారకమైనది. పంటలపై దీని చెడు ప్రభావం ఉండి దిగుబడి తగ్గిపోతూ ఉంటుంది. అలాగే శ్వాసకోశ వ్యాధులకు కారణభూతమౌతుంది. 2. స్ట్రాటోస్ ఫెరిక్ ఓజోన్. ఇది భూమికి 30 నుండి 50 కిలోమీటర్ల ఎత్తులో ఉండి సుమారు 25 నుండి 40 కిలోమీటర్ల మందంతో పాలపై మీగడలా భూమి ఉపరితలం చుట్టు ఉంటుంది. దీని ఫలితంగా అతినీలలోహిత కిరణాలు భూమిపై నేరుగా పడకుండ ఉంటాయి. ఆ పొరే కనుక లేకపోతే సకల జీవరాసులు నాశనమయ్యేవి. అంతేకాకుండా మానవులు చర్మవ్యాధులు, కంటి జబ్బులు, మానసిక వైకల్యం మరియు క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల బారిన పడటంతో పాటు సంతానోత్పత్తి కూడా తగ్గిపోయి ఉండేది. కనుక ఓజోన్ పరిరక్షణకు చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తు తరాలకు మనము ద్రోహము చేసిన వారమవుతాము.ఓజోన్ పరిరక్షణకు క్లోరో, ఫ్లోరో కార్బన్ల వాడకాన్ని నిషేధించాలి.భూతాపాన్ని తగ్గించేందుకు వీలయ్యే అన్ని చర్యలు చేపట్టాలి. మొక్కలు, చెట్లను పెంచాలి. అడవుల నరికివేతను అడ్డుకోవాలి.పర్యావరణాన్ని రక్షించే చర్యలు చేపట్టాలి. సాంప్రదాయ ఇంధన వనరుల స్థానంలో సోలార్ విద్యుత్తు వాడకాన్ని పెంచాలి. ప్రకృతి ప్రసాదించిన వనరులను పరిమితంగా వాడుకోవాలి.సాధ్యమైనంత మేరకు వ్యక్తిగత వాహనాలను తగ్గించి ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలి. వీలైనంతవరకు సేంద్రియ ఉత్పత్తులనే వాడాలి. మనం నిత్యం వాడే వస్తువులలో పర్యావరణ హిత వస్తువులనే కొనుగోలు చేయాలి. ఏ.సి ల వాడకాన్ని తగ్గించాలి.అమలుచేయాలి. ఈ విధమైన కార్యక్రమాలు చేపట్టి ఓజోనును రక్షించినచో అది మనలను రక్షిస్తుంది. ఇది మన అందరి సామాజిక బాధ్యత. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం చిత్తశుద్ధితో కృషి చేసినప్పుడే ఈవిధమైన కార్యక్రమాలు విజయవంతం చేయాలని అని అన్నారు.ఈ సందర్భంగా పిల్లలందరిచేతా ఓజోన్ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మజ, శ్రీ వీరేశం,విద్యార్థిని, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ,విష్ణు ప్రసాద్, అమ్మయ్య చౌదరి,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ నగర్‌లో డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**- రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదల సమస్యలను పట్టించుకోని స్థానిక కార్పొరేటర్**
**- డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా సంబంధిత అధికారులు చర్యలు వెంటనే చేపట్టాలి**
**- బిజెపి నాయకులు కుమార్ యాదవ్**





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్ కాలనీ 133 బ్లాక్ దగ్గర డ్రైనేజీ వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు, బిజెపి నాయకుల దృష్టికి తీసుకొస్తే పీజేఆర్ బిజెపి నాయకుడు ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి బిజెపి యువమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల మధ్య డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమై ఇండ్ల నుండి వచ్చే డ్రైనేజీ ఇండ్ల మధ్యనే నిలిచిపోవడం వలన దుర్గంధపు వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కబ్జాలతో కాలయాపన చేస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా మోసం చేస్తున్నారని అన్నారు. కేవలం ఆర్థికంగా బలంగా ఉన్నటువంటి కాలనీలలో మాత్రమే ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారే తప్ప నిరుపేదలు, సామాన్య ప్రజలు, రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు జీవనం సాగిస్తున్న కాలనీలలో చిన్నచూపు చూస్తూ సమస్యలను గాలికి వదిలేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వెంటనే సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి ఈ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. పరిష్కారం చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాధికారులను, ప్రజాప్రతినిధులను హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, కేశవరావు, బిజెపి నాయకులు రామరాజు, నర్సింగ్ యాదవ్, సురేష్, జ్యోతి, రాజు, యువత, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేధా స్కూల్‌లో ఆల్ఫా జోల తయారీ, మొద్దు నిద్రలో రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు

**- విద్యాబుద్ధులు నేర్పించాల్సిన పాఠశాలలలో మత్తు పదార్థాలను తయారు చేయడం ఏంటి...?**
**- సమాజం ఎటువైపు పోతుంది...? - మేధా స్కూల్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలి**
**- సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండలం ఓల్డ్ బోయిన్పల్లి లోని మేధా స్కూల్ లో నే ఆల్ఫా జోలం మత్తు పదార్థం తయారు చేయడం దానిని నిరసిస్తూ సిపిఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్కూల్ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొని ఆయన మాట్లాడుతూ స్కూల్లో మత్తు పదార్థాలు తయారు చేయడం అనేది చాలా బాధాకరమని విద్యాబుద్ధులు నేర్పించాల్సిన పాఠశాలలో, మత్తు పదార్థాలు తయారు చేస్తూ మత్తు పదార్థాలకు నిలయంగా మారిన ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలను చూస్తుంటే ఈ సమాజం ఎటువైపు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మేధా స్కూల్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని, స్కూల్లో చదువుతున్న విద్యార్థులు 63 మంది ని ఆ పిల్లల తల్లిదండ్రులు ఎంచుకున్న ప్రైవేటు స్కూళ్లలో ఈ సంవత్సరం నష్టం పోకుండా చదివించే పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం దే పూర్తి బాధ్యత అని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా తేటతెల్లమైతుందని అన్నారు. కమర్షియల్ పనులు జరుగుతున్న బిల్డింగ్ లో స్కూలు నడిపించుకోవాలని పర్మిషన్ ఇవ్వడం దేనికి సంకేతం అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా 63 మంది పిల్లల తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలపై రెగ్యులర్గా తనిఖీలు చేయాలని పర్మిషన్ ఇచ్చే ముందు అన్ని విధాల సౌకర్యవంతమైన స్థలాల్లో మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలకు పరిమితం అవుతూ గంజాయి, రహిత డ్రగ్ రహిత రాష్ట్రంగా చేస్తామనడం కాదు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సీరియస్ గా గ్రేటర్ హైదరాబాద్ ని జల్లెడ పట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కల్తీలకి అడ్డాగా మారిపోయిందని రాష్ట్ర ప్రభుత్వం జోష్యం చూస్తుంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర విడి సీరియస్‌గా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా కృషి చేయాలని అన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు ఎం. శంకర్, మండల కమిటీ సభ్యులు వెంకట్ నర్సయ్య, శ్రీధర్, జగన్, వెంకట్, ధర్మారావు, రాము, ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్, నాగభూషన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి పిలుపు**




**తాండూర్ సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి :** నేడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు జరుపుకుంటామని బిఆర్ఎస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించిన నాటి నుండి తెలంగాణ రాష్ట్రానికి విలీనం దినోత్సవంగా జరుపుకోవడానికి అప్పటి ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అదేవిధంగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నేడు అన్ని గ్రామాలలో కూడ కార్యకర్తలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ విలీనం దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఒక్కో పార్టీ ఒక్కో విధంగా సెప్టెంబర్ 17ను ఇలా జరుపుకోవడం తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని అయన ఆవేదన వ్యక్తపరిచారు.

## బదిలీపై వెళ్లిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ క్యాషియర్‌కి ఘనంగా సన్మానం



**బషీరాబాద్ సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకులో క్యాషియర్‌గా సుమారుగా మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున ప్రమోషన్‌తో ఫీల్డ్ ఆఫీసర్గా నరేందర్ రెడ్డి హకీంపేట్ బదిలీ కావడం జరిగింది, ఈ కార్యక్రమంలో మంగళవారం రోజు బ్యాంకు కార్యాలయంలో నరేందర్ రెడ్డిని ఘనంగా శాలువా పూలమాలతో సొసైటీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, ముకుంద్ వివిధ గ్రామాల రైతులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంలో హనుమంత్ రెడ్డి, ముకుంద్, మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు అకౌంట్, డ్రా చేసే డబ్బుల విషయాల్లో, ఎటువంటి సమస్యలు లేకుండా వచ్చిన ఖాతాదారులకు మంచి పనులు చేసేవారని అన్నారు, ఇక్కడ నుండి ప్రమోషన్ తో ఫీల్డ్ ఆఫీసర్గా వెళ్లడం చాలా సంతోషమని అన్నారు ఇక్కడ ఏ విధంగా విధులు నిర్వహించారో అక్కడ కూడా మంచిగా పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు సిబ్బంది కందు, వివిధ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి మాఫియా.. యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు

**- అక్రమంగా మట్టి తరలిస్తున్న ఐదు టిప్పర్లు పట్టివేత**



**యాలాల, సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి :** దౌలాపూర్ గ్రామ శివారులో అక్రమంగా మట్టి తరలిస్తున్న ఐదు టిప్పర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ విఠల్ రెడ్డి మాట్లాడుతూ... అనుమతి పత్రాలను కోరగా వారి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు ఎర్రమట్టి తవ్వకాలు జరిపి అక్రమంగా తరలిస్తున్నారని మాకు నమ్మదగిన సమాచారం రాగా మేము అక్కడికి వెళ్లి పరిశీలించగా అక్కడ ఐదు టిప్పర్లు అందులో నాలుగు టిప్పర్ల మట్టి నింపి ఉండి ఒక టిప్పర్ ఖాళీగా ఉండగా మేము ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఎర్ర మట్టిని అక్రమంగా తరలిస్తున్నరని తెలిసి ఆ ఐదు టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగినది.ఆ ఐదు టిప్పర్లపై చట్టపరమైన చర్యల కొరకు సంబంధిత శాఖకు అప్పగించి వాటిపై చర్య తీసుకునబడును.

## విధి దీపాలను ఏర్పాటు చేయించిన మీర్ తాహేర్ అలీ



**పరిగి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో విధి దీపాలులను పరిగి మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ ఏర్పాటు చేయించారు. గతవారం వర్షాలకు విద్యుదిపాలు పని చేయకపోవడంతో ఖాన్ కాలనీలోని గల్లీలో చీకటి ఏర్పడడంతో స్థానికులు మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీకి మంగళవారం తెలుపగా మాజీ కౌన్సిలర్ తక్షణమే మున్సిపల్ సిబ్బందితో స్తంభాలకు విధి దీపాలు ఏర్పాటు చేయించారు. అనంతరం తాహేర్ అలీ మాట్లాడుతూ వార్డులో ఏ సమస్య వున్నా నా దృష్టికి వచ్చిన వెంబడే నా శాయశక్తులతో పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. దీనితో కాలని వాసులు మాజీ కౌన్సిలర్ కు తమ ఆనందం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## భర్త వేధింపులతో పురుగుల మందుతాగి వివాహిత ఆత్మహత్య



**యాలాల, సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి :** యాలాల్ మండలం పరిధిలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన వడ్డే రాములమ్మ భర్త వెంకటప్ప ఇచ్చిన ఫిర్యాదు తన కూతురు అయినా వడ్డే సావిత్రిని 16 సంవత్సరాల క్రితం అక్కంపల్లికి చెందిన మల్లేష్‌కు ఇచ్చి వివాహం చేశారు. వివాహమైన రెండు మూడు సంవత్సరాలు మంచిగానే జీవించినారు ఆ తర్వాత మల్లేష్ తాగుడుకు అలవాటు పడి భార్యను కొట్టడం తిట్టడం వేధించడం చేయగా బాధలు భరించలేక దానితోపాటు ఆడపడుచులైనటువంటి పెంటమ్మ,అంజమ్మలు కూడా వేధించడంతో భర్త మల్లేష్ బాగా కొట్టడంతో పురుగుల మందుతాగి వికారాబాద్ లోని మిషన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లేష్ పై ఆడపడుచుల పై కేసు నమోదు చేశారు.

## ప్రజావాణి లో కలెక్టర్ ముందు పెట్రోలు పోసుకుంటామని బెదిరింపు

- సమస్య ను సామ్యరస్యంగా చెప్పుకోవాలి అని పోలీస్ మందలింపు
- సదరు కానిస్టేబుల్ పిర్యాదు మేరకు కేసు రిజిస్టర్
- ఇకపై ఎవరన్నా బెదిరింపులకు పాల్పడితే చట్ట చర్యలు తీసుకుంటాం పోలీస్ శాఖ

జగిత్యాల' టౌన్ సెప్టెంబర్ ' 16 'ప్రజా జ్యోతి: సోమవారం రోజున జగిత్యాల పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జగిత్యాల టౌన్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ప్రజావాణిలో భాగంగా వారి యొక్క విధి నిర్వహణలో ఉ ండగా పల్లికొండ ప్రవీణ్ %ం/శీ% నరసయ్య, నివాసం: జగ్గాసాగర్ గ్రామం,మెట్పల్లి మండలం, జగిత్యాల జిల్లా అను వ్యక్తి మరియు






మరి కొంతమంది కలిసి కలెక్టరేట్ గేటు లోపటికి చొచ్చుకు వచ్చి మా చెరువులు మాకు కావాలి అని నినాదాలు చేస్తూ మా చెరువులపై మాకు హక్కులు కల్పించకపోతే ఆత్మహత్య చేసుకుంటాం అంటూ అధికారులను బెదిరిస్తూ ఎవరికి కనపడకుండా వారి వెంట బాటిల్లో తెచ్చుకున్న పెట్రోల్ మీద పోసుకుంటామని భయభ్రాంతులకు గురి చేస్తూ ఉండగా అడ్డుకోవడానికి వెళ్లిన పోలీస్ సిబ్బంది పైన కూడా పెట్రోల్ పడినది అందువల్ల అక్రమంగా కలెక్టరేట్ లోపటికి ప్రవేశించి అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ పెట్రోల్ పోసుకుని చనిపోతానని బెదిరించిన మరియు పోలీసులపై పెట్రోల్ పడడానికి కారణమైన సదరు వ్యక్తులపై జగిత్యాల టౌన్ కానిస్టేబుల్ విజయేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ సబ్ఇన్స్పెక్టర్ కే. కుమారస్వామి కేసు నమోదు చేయనైనది అని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పీ కరుణాకర్ తెలియపరిచారు. ఇకముందు ఎవరైనా వ్యక్తులు ఇలాంటి బెదిరింపులకు పాల్పడితే వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలన

- ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలపండి
- నియోజకవర్గ కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ మెట్పల్లి ఆర్డీఓ నక్క శ్రీనివాస్

కోరుట్ల సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి ప్రతినిధి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు త్వరగా పనులు పూర్తి చేయాలని అదేవిధంగా ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత



అధికారులను సంప్రదించాలని మెట్పల్లి ఆర్డీఓ నక్క శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని బట్టి ప్రభుత్వం నేరుగా లబ్ధిదారి అకౌంట్లో డబ్బులు పడుతున్నాయి. గ్రామంలోని పలు ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి పూర్తిస్థాయిలో త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీచేసి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్

### విద్యార్థులతో కలిసి భోజనం

జగిత్యాల టౌన్, సెప్టెంబర్16, (ప్రజా జ్యోతి) జగిత్యాల పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మిక తనిఖీచేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిందని ప్రస్తుతం ప్రతి రోజు అందించే మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డైట్ మెనూ ను పక్కాగా అమలు చేయాలని%ు% సిబ్బందిని ఆదేశించడం జరిగింది. చదువుల్లో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాస్ లు తీసుకోవాలని సూచించారు.



## రెండవ వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసిన ఏఎంసీ డైరెక్టర్ ఎంఏ.వాసిత్

కోరుట్ల సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి ప్రతినిధి

కోరుట్ల పట్టణంలోని 2 వ వార్డ్ లో



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణానికి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎంఏ వాసిద్ మంగళవారం రోజున ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2 వ వార్డులో దాదాపు 22 మంది ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా నేటి రోజున నల్ల లింగమ్మ ఇండ్ల గృహ నిర్మాణం కొరకు ముగ్గు వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కొరకు కృషి చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ తిరుమల గంగాధర్, వార్డు ప్రజల కోసం కష్టపడి పని చేస్తున్న 2,వ వార్డ్ ఇంచార్జ్ ఎం.ఏ ముజ్జు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ అతిక్,మారుతి,రాజయ్య,సోహెల్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు మంజూరితో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి...

- మేకల ప్రభాకర్ యాదవ్
- నిధుల మంజూరు పట్ల బీజేపీ నాయకుల సంబరాలు

రామడుగు,సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) రోడ్డు మంజూరితో ప్రయాణికుల కష్టాలు తీరని ఉన్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా చొప్పదండి నుండి మల్యాల వరకు 50 ఫీట్ల రోడ్డు మంజూరి పట్ల రామడుగు బిజెపి శాఖ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం గోపాల్ రావు పేట గ్రామంలో బస్టాండ్ కూడారి వద్ద బాణ సంచాలు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ చొప్పదండి నుండి మల్యాల వరకు రోడ్డు సరిగా లేక ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారని నేడు కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవతో ఆ కష్టాలు తీరని ఉన్నాయని అన్నారు. చెప్పండి



నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి 50 కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షనీయాంశమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రామ్ కిషన్, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపల్లి నరేష్,పూరెల్ల శ్రీకాంత్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు ఐలయ్య,కళ్యాణ్ శివ,రమేష్, అభిషేక్,తిరుపతి ,ఎల్లయ్య, శ్రీనివాస్,రాకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల సాకారం

- అర్నకొండ - మల్యాల
- డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 50 కోట్లు మంజూరు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవ

చొప్పదండి, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి): చొప్పదండి నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరింది. చొప్పదండి మండలం అర్నకొండ నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు 30 కిలోమీటర్ల మేర ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చి కొత్తగా నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం రూ. 50 కోట్లు మంజూరు చేసింది. కేంద్ర రహదారుల మౌలిక వసతుల నిధుల నుండి మంజూరి లభించడంతో చొప్పదండి రూరల్ మండల బీజేపీ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ నాయకులు, స్థానికులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. గతంలో ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉండటం వల్ల ప్రజలు పడుతున్నకష్టాలు తీరనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వల్ల సమీప గ్రామాల ప్రజల రవాణా సమస్యలు తీరుతాయని,గోపాలరావుపేట ఒక వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. జూలపల్లి, ధర్మారం, చొప్పదండి మండలాల ప్రజలు రామడుగు, పెగడపల్లి, మల్యాల, జగిత్యాల వంటి పట్టణాలకు, అలాగేకొండగట్టు, వేములవాడ వంటి పుణ్యక్షేత్రాలకు సులభంగా ప్రయాణించవచ్చనిపేర్కొన్నారు. రైతులు తమ పంట ఉత్పత్తులను తరలించడానికి, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులుప్రయాణించడానికి ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందనివివరించారు. సింగిల్ రోడ్డు అధ్వాన్నంగా మారడంతో, డబుల్ రోడ్డుగా మార్చాలని అనేక సంవత్సరాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందుతున్నాయి. ఈ రోడ్డు కోసం గతంలో కూడా సింగిరెడ్డి కృష్ణారెడ్డి నాయకత్వంలో



పోస్ట్ కార్డు ఉద్యమంనిర్వహించడంతోపాటు ఎన్నోసార్లు బీజేపీ నాయకులు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు. ఎట్టకేలకు డబుల్ రోడ్డు మంజూరు కావడంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, స్థానిక సంస్థల జెడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, మాజీ మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి, బైరగోని కిట్టు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, దామెర మధుసూదన్ రెడ్డి, సింగసాని కనకయ్య, గసిగంటి రవి, గొల్లపల్లి మునీందర్, దీకొండ శంకర్, మేకల రాములు, మల్లేశం, వెంకటేష్, దూస చిరంజీవి, పరశురాం , అశోక్ , ఇరుకుల రాజు, బాబు తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలియజేసిన బీజేపీ నాయకులు తెలంగాణ రాష్ట్రానికి మొత్తం 868 కోట్ల నిధులు మంజూరు కాగా కేవలం కరీంనగర్ పార్లమెంటు పరిధిలోనే 150 కోట్లు వచ్చాయని ఇందులో మూడో వంతు 50 కోట్ల రూపాయలు చొప్పదండి నియోజకవర్గానికి రావడం అనందకరమని,ఈ రోడ్డు మంజూరు కోసం ప్రత్యేక శ్రద్ధ వహించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఉ పరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లకు ఈ సందర్భంగా బీజేపీ నాయకులుకృతజ్ఞతలు తెలియజేశారు. అర్నకొండ నుండి రాగంపేట, గోపాలరావుపేట,బూరుగుపల్లి మీదుగా మల్యాల క్రాస్ రోడ్డు వరకు ఉన్న ఈ

## మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ -16: మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్,దయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, డేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత,



పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ , డిపిఓ వీరబు చ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడిని పరామర్శించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

జగిత్యాల, సెప్టెంబర్,16, (ప్రజా జ్యోతి) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న మల్లాపూర్ మండల కేంద్రం మన తెలంగాణ రిపోర్టర్ మిడిదొడ్డి మల్లేష్ ను, టియుడబ్ల్యూజే



(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ రావు వేంపల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం పరామర్శించారు. మల్లేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల చారి, జిల్లా సహాయ కార్యదర్శి కోరెపు రాజ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగిరెడ్డి రఘుపతి, పాత్రికేయులు సింగిడి శంకర్,వాసం లింబాద్రి,వాసరి రవి,సురేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ....

సుల్తానాబాద్, సెప్టెంబర్16(ప్రజా జ్యోతి): సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు




సాధించారు. ఈనెల 14న కరీంనగర్ లో జరిగిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు స్పారింగ్,కట విభాగంలో సాయి మణిదీప్,ఎస్ సృజన్ బంగారు పథకాలు సాధించగా కట, స్పారింగ్ విభాగంలో తరుణ్, అభిరామ్, శ్రీతన్ రజత పథకాలు సాధించారు. కటా విభాగంలో మైత్ర వరుణ్ కాంస్య పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కనకేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 16) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి రాజయ్య ఆస్పత్రి బిళ్ళలను



ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపించగా 60 వేల రూపాయల మెడికల్ బిల్ మంజూరు అయినట్టు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నమ్మిన ల కొండ సత్యనారాయణ ,మాజీ గ్రామ సర్పంచ్ పడగల రవీందర్ తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ జజ్జరి దేవేందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న మెడికల్ బిల్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు శ్రీనివాస్ , వరద కిషన్ , నమీలకొండ కొండ ప్రవీణ్ ,చెక్కల సత్తయ్య ,పాల్గొన్నారు.

## నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం అందజేస్తాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి): ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ క్రింద భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం అన్నారు. గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం అందించడానికి ప్రభుత్వం రూ. 23 కోట్లు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి నిర్వాసితులు ఆందోళనకు గురికా వద్దని, అన్ని రకాలుగా అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## టి న్యూస్ జిల్లా బ్యూరో సాంబ సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ బానోత్ చంద్రావతి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పోలీసులు అక్రమ కేసు నమోదు చేసి వేధింపులకు గురిచేస్తున్న టీ న్యూస్ ఖమ్మం జిల్లా బ్యూరో సాంబశివరావు కుటుంబాన్ని వైరా మాజీ శాసనసభ్యులు డా. బానోత్ చంద్రావతి పరామర్శించారు.యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలపై వార్తలు సేకరిస్తున్న సాంబశివరావుపై ఖమ్మం జిల్లా కొణిజర్ల పోలీసులు అక్రమ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డా.చంద్రావతి ఖమ్మం బంగారయ్య నగర్‌లోని సాంబశివరావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లే, ప్రశ్నించే పాత్రికేయులు, సోషల్ మీడియా యాక్టివిస్టులు, సామాజిక కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి వేధించడం పరిపాటిగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో అధైర్యపడకుండా,పిల్లలు కలత చెందకుండా జాగ్రత్తగా ఉండాలని సలహా ఇస్తూ, మీ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారని పేర్కొన్నారు.



## సుశీల మృతికి ఎమ్మెల్యే రాగమయి నివాళి

సత్తుపల్లి సెప్టెంబర్16(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని రామానగరం గ్రామానికి చెందిన బొందల రాంబాబు వారి మాతృమూర్తి సుశీల మంగళవారం మృతిచెందినారు.



ఆమె మరణం వార్త తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఒంటెద్దు సాయిలు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఇంటూరి భద్రమ్మ పార్థివదేహానికి నివాళులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ గుండెపోటుతో మరణించగా,భద్రమ్మ పార్థివదేహాన్ని సందర్శించి, పూల మాలలతో నివాళులర్పించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్



పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి.కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, పాలేరు నియోజకవర్గ ముఖ్య నాయకులు వెంకన్న, కూసుమంచి మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ భద్రాద్రి వారితో కలిసి మొక్కలు నాటటం చాలా సంతోషంగా ఉంది

### కె. దామోదర్ రావు, దేవస్థానం ఈవో

భద్రాచలం టౌన్, సెప్టెంబర్: 16, ప్రజా జ్యోతి:

గ్రీన్ భద్రాద్రి గారితో కలిసి మొక్కలు నాటడం సంతోషంగా ఉందని భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో దామోదర్ రావు అన్నారు. మంగళవారం స్థానిక భద్రాచలం శాఖా గ్రంథాలయంలో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,



గత 14 ఏళ్లుగా నిరంతరంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తూ నేడు భద్రాచలంలో అపారమైన వృక్ష సంపదను అందించిన గ్రీన్ భద్రాద్రి వారి సేవలు ప్రసంశ నియమన్నారు. మొక్కలు నాటటం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని, ఆ అలవాటు పిల్లలకు కూడా పెంపొందించాల్సిన అవసరం ఉందని, అప్పుడే భవిష్యత్తు తరాలకు సురక్షితమైన వాతావరణం అందించగలమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టె లలిత, కోఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు యేగి సూర్యనారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, గంగాధర వీరయ్య, సౌమ్య, వాణీ రామ్, సంపత్, బిర్రు సుధాకర్, లైబ్రేరియన్ జానీ, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం పామాయిల్ విత్తనాలు పై సమగ్ర దర్యాప్తు జరపాలి

### పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కారం కు తోడ్పాటు అందించాలి

### ఢిల్లీలో అఖిల భారత కిసాన్ సభ జాతీయ నాయకత్వం కు వినతి

సత్తుపల్లి సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)

విదేశాల నుంచి పామాయిల్ నాసిరకం విత్తనాలు దిగుమతి చేసి తెలంగాణా రాష్ట్రం లో నర్సరీ లో పెంచి సరఫరా చేసి రైతులకు నష్టం చేసిన సంస్థలపై సమగ్ర దర్యాప్తు జరపాలి అని, రైతులకు నష్టపరిహారం అందించే విధంగా పామాయిల్ రైతులకు తోడ్పాటు అందించాలి అని తెలంగాణ పామాయిల్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీ సూరజిత్ భవన్ లో అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు అశోక్ దవాలె, కార్యదర్శి విజుకృష్ణన్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు తుంబూరు మహేశ్వర రెడ్డి కార్యదర్శి కొక్కరపాటి పుల్లయ్య పామాయిల్ రైతుల సమస్యలు వివరించారు,2019,20,21 వరుస సీజన్లో విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న నాసిరకం విత్తనాలు నర్సరీ లో పెంచి రైతులకు సరఫరా చేయడం వల్ల ఐదు, ఆరు సంవత్సరాల గా పామాయిల్ తోటలు




పెంచి దిగుబడులు రాక పోవడం తో రైతులు ఎకరాకు సంవత్సరం కు రెండు లక్షల రూపాయలు నష్టపోవడం తోపాటు ఎకరాకు ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేసి తీవ్రంగా నష్టపోతున్నారు అని విదేశీ నాసిరకం విత్తనాలు దిగుమతి చేసిన సంస్థలు పై విచారణ జరిపి రైతులకు నష్టపరిహారం అందించాలి అని,అందుకు అఖిల భారత కిసాన్ సభ తోడ్పాటు అందించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి సాగర్, ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మూడు శోభన్, పి జంగారెడ్డి, శ్రీనివాసులు,సోమయ్య, వెంకట్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అరెస్టుపై సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందించిన కల్లూరు మండల జర్నలిస్టులు..

### మద్దతుగా ఐ జే యు ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు

కల్లూరు సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ నిరసనగా కల్లూరు డివిజన్ సబ్



కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రాన్ని కల్లూరు మండల ఐజేయు ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు కల్లూరు మండలం జర్నలిస్టులు అందించారు. ఖమ్మం జిల్లా ప్రముఖ న్యూస్ ఛానల్ బ్యూరో సాంబశివరావు మరియు కెమెరా మెన్ మైన్ నాగరాజు పై పెట్టిన అక్రమ కేసును వెంటనే రద్దు చేయాలని కల్లూరు మండల ఐ జే యు యూనియన్ జర్నలిస్టులు నిరసన తెలిపారు. బావ ప్రకటన స్వేచ్ఛను హరించే విధంగా ప్రభుత్వాలు అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఖమ్మం జిల్లా టి యు డబ్ల్యు జె ( ఐజేయూ ) కార్యవర్గ సభ్యులు ప్రముఖ దినపత్రిక జర్నలిస్ట్ లు షేక్ మున్నాఫ్, ఉబ్బన బాబురావు ప్రశ్నించారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపే బాధ్యత జర్నలిస్టులపై ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగానికి లోబడే ప్రభుత్వాలు పనిచేయాలని ప్రభుత్వాలు తప్పులుంటే సరిదిద్దుకోవాలి తప్ప వార్తలు రిపోర్ట్ చేసే జర్నలిస్టులబిపై అక్రమ కేసులు బనాయించి కేసులు పెట్టడం సరికాదని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా, సమాజంలో జరుగుతున్న సమస్యలను నిరంతరం వెలుగులో పెట్టే జర్నలిస్టులు పై కక్ష రాజకీయాలతో సాధింపుతో అక్రమ కేసులు పెట్టడం సరికాదని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ దినపత్రిక జర్నలిస్టులు ఖమ్మం జిల్లా ఎలక్ట్రిషన్ అధ్యక్షులు ధర్నాసి బాలరాజు, కార్మికుల గౌరవ సలహాదారు వేము రాంబాబు, రాథోడ్ శ్రీనివాసరావు, కోట పుల్లయ్య, జానపాటి రోజ్ వేణు, ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, చెవుల నరేష్ తేళ్లూరి సుమన్, చెవుల నరేష్, జర్పుల సురేష్, వెంకటేశ్వర్లు కొత్తపల్లి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో అవకతవకలు

ఐటిడిఏ ఏపీఓ పై ఆగ్రహం

భద్రాచలం టౌన్ , సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి స్థానిక చర్లరోడ్డు గల గిరిజన గురుకుల కళాశాలలో నెలరోజుల క్రితం విద్యార్థినీలు తినే ఆహారం లో పురుగులు రావడంతో ప్రిన్సిపాల్, వార్డెన్‌ను సస్పెండ్ చేసిన విషయం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద కలకలం రేపింది. కానీ కేవలం నెల రోజుల్లోనే అదే కళాశాలలో వారిని తిరిగి పోస్టింగ్ ఇవ్వడం మరింత వివాదానికి దారితీసింది. ఈ వ్యవహారంపై గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకుడు తెల్లం నరేష్ ఘాటుగా స్పందించారు. ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఐటిడిఏలో ఏపీవోగా ఏళ్ల తరబడి పాతుకుపోయిన గిరిజనేతరుడు డేవిడ్ రాజ్ విచారణ పేరుతో అనుకూల రిపోర్ట్ ఇచ్చి, తప్పు చేసినవారిని కాపాడారని ఆరోపించారు. విద్యార్థుల ఆహారం విషయంలో నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి అదే చోట తిరిగి నియమించడం దారుణం మండిపడ్డారు. అంతేకాకుండా ఈ వ్యవహారానికి ఎలాంటి సంబంధం లేని



ఒక దళిత మహిళా ఫిజికల్ డైరెక్టర్‌ను కుట్ర పన్ని బదిలీ చేయించారని వాపోయారు. గిరిజన సంఘాల అభిప్రాయాలను విస్మరించి, మగ సిబ్బందిని తొలగించాలన్న ఆదేశాలను కూడా పట్టించుకోని ప్రిన్సిపాల్, ఆర్సిఓ, రాజకీయ ముసుగులో ఉన్న అధ్యాపకుడు కలిసి కలహాలు సృష్టించారని, ఇలాంటి వ్యవస్థ గిరిజన విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోందని నరేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన వ్యతిరేక విధానాలు కొనసాగితే పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తూ, వెంటనే ఏపీవోను బదిలీ చేయాలని, ఆయన చేసిన ఏకపక్ష విచారణపై ప్రత్యేక దర్యాప్తు జరపాలని, భద్రాచలం ఐటిడిఏలో గిరిజన చట్టాల ప్రకారం గిరిజన ఉద్యోగినే ఏపీవోగా నియమించాలని స్పష్టం చేశారు. తక్షణ చర్యలు లేకపోతే ఉద్యమిస్తామని, అవసరమైతే న్యాయపోరాటం కూడా చేస్తామని ఘాటుగా హెచ్చరించారు. పిల్లలకు పురుగుల అన్నం పెట్టినవారిని కాపాడుతూ, న్యాయం చెప్పిన దళిత మహిళను బలి చేయడం సహించబోమని ఆయన స్పష్టం చేశారు.

## పాల్వంచలో యూరియా క్యూ లో నిరాశ రైతులకు ఆశ బుగ్గ! కనకేష్ పటేల్ ఉచిత భోజనం.

పాల్వంచ (రూరల్),సెప్టెంబర్ 16,ప్రజా జ్యోతి:

యూరియా ఎరువు బస్తాలు కోసం పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద దీర్ఘ క్యూ లో వేచి ఉన్న రైతుల పట్ల సానుభూతి తో, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ నిరంతరాయంగా రెండవ రోజు ఉచిత భోజన వ్యవస్థను ఏర్పాటు చేశారు.

గత 45 రోజులుగా జిల్లాలో యూరియా తీవ్ర సంకటం కొనసాగుతూ,దూర ప్రాంతాల నుంచి వచ్చి సొసైటీ ఆఫీస్ వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి ఉండవలసి వస్తున్న సుమారు 250 మంది రైతుల కష్టాన్ని తీవ్రంగా గమనించిన కనకేష్ పటేల్,వారి కడుపు నిండినట్లు చూస్తే తనకు సంతృప్తి అని తెలిపారు.ఈ సేవను రాబోయే రోజులలో కూడా నిరంతరం కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

సహృదయ దాతలకు అభ్యర్థన

ఈ సందర్భంగా కనకేష్ పటేల్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సహృదయం గల సామాజిక దాతలందరినీ,యూరియా కోసం వేచి ఉన్న రైతులకు ఏ విధమైన సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం ద్వారా సమాజంలోని ఇతర ప్రముఖులు కూడా ముందుకు వచ్చి రైతుల సహాయార్థం చేతులెత్తుతారని ఆశించారు.

నీటి సదుపాయం కూడా సాధ్యపడటం లేదు. ఇటువంటి పరిస్థితిలో,రైతుల బాధను చూసి కనకేష్ పటేల్ తన సొంత ఖర్చులో భోజనం ఏర్పాటు చేయడం అత్యంత



రైతుల సౌకర్యం కోసం పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెం ప్రాంతం నివాసి, దివ్యశ్రీ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ యజమాని తోట సతీష్ కూడా ముందుకు వచ్చారు.ఆయన నిన్నటి నుంచి ఉచితంగా మినరల్ వాటర్ బాటిళ్లను సరఫరా చేస్తున్నారు.

రాజకీయ నాయకుల ప్రతిస్పందన

కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించిన పాల్వంచ టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ మాట్లాడుతూ, "ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు.రైతులకు సరిపడా యూరియా అందించడం ఈ ప్రభుత్వానికి సంతోషకరమైన విషయం" అని విమర్శించారు.రైతుల తరపున మరియు పార్టీ తరపున కనకేష్ పటేల్కు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ల కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, గంగాధరి పుల్లయ్య, వల్లపిన్ని వెంకటేశ్వర్లు, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, గజ్జెల రితిక్, కొండే మనోజ్, కూరెల్లి మురళి మోహన్, ఆలి, సిహెచ్ ప్రవీణ్, కొమ్మాలపాటి నిఖిల్, గడ్డం శ్రీకాంత్, తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బోడు పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

టేకులపల్లి,సెప్టెంబర్ 16,ప్రజాజ్యోతి:

టేకులపల్లి మండలం బోడు పోలీస్ స్టేషన్‌ను ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రబాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మొదట స్టేషన్‌ను పరిశీలించిన ఆయన,ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్ పనితీరును సమీక్షించారు. అనంతరం రోజువారీగా





నిర్వహించే జనరల్ డైరీ, బీట్ డ్యూటీ బుక్స్‌తో పాటు ఇతర రికార్డులను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలనీ,స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడే క్రమంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం అందించాలన్నారు.నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు నేర నియంత్రణ, చట్ట పరిరక్షణలో ప్రతి ఒక్కరు కట్టుదిట్టంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే స్టేషన్ ప్రాంగణం శుభ్రత, క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణపై ఎల్లప్పుడూ శ్రద్ధ వహించాలని సూచించారు.

ప్రజలకు న్యాయం అందించే దిశగా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలని డీఎస్పీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్సై పి. శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్వర్ణోత్సవ లోగో ఆవిష్కరణ.

పాల్వంచ(రూరల్),సెప్టెంబర్ 16,ప్రజా జ్యోతి:

కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్థాపనకు 50 ఏళ్లు పూర్తయ్యే సందర్భంగా డిసెంబర్ 28న జరగనున్న స్వర్ణోత్సవ వేడుకల ప్రత్యేక లోగోను ఘనంగా ఆవిష్కరించారు. రిటైర్డ్



టీచర్ చక్రవర్తి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఖాదర్, ప్రస్తుత ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ లు ఈ లోగోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు,ప్రస్తుత సిబ్బంది పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ,ఈ సంస్థ గత 5 దశాబ్దాలుగా గ్రామీణ విద్యార్థుల జీవితాలను మార్చిందని,భవిష్యత్తులో కూడా పూర్వ విద్యార్థులు సహకరించాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 28న జరగనున్న వేడుకలను విజయవంతం చేయడానికి అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయించారు.

## ఎర్రగుంట పిహెచ్సీ లో 17, 19 తేదీలలో మహిళా వైద్య శిబిరాలు

అన్నపురెడ్డిపల్లి,సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి:

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 17, 19 తేదీలలో మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించబడనున్నాయి. "స్వస్థ నారీ %-% సశక్త పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా నిపుణులైన వైద్యులు మహిళలను పరీక్షించి, అవసరమైన వారికి పలు రకాల పరీక్షలు చేసి తగిన చికిత్స అందించనున్నారు.

ఈ శిబిరాల ముఖ్య ఉద్దేశ్యం ఆరోగ్యకరమైన మహిళ %-% సాధికార కుటుంబం. మహిళలు, పిల్లల ఆరోగ్యం, సంక్షేమాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా %-% శిశు అభివృద్ధి శాఖలు సంయుక్తంగా ప్రారంభించాయి.

ప్రధాన లక్ష్యాలు:

మహిళలకు, పిల్లలకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించడం.

వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స కల్పించడం.

తల్లి, పిల్ల, కౌమార బాలికల ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడం.

ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకునేలా కుటుంబాలను ప్రోత్సహించడం.

కార్యక్రమ ముఖ్యాంశాలు:

రక్తపోటు, మధుమేహం, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, రక్తహీనత, క్షయ, సికిల్ సెల్ వ్యాధులపై పరీక్షలు.

గర్భిణీ స్త్రీలకు ప్రసవ పూర్వ పరీక్షలు, పిల్లలకు టీకాలు, పోషకాహార సలహాలు, రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన యోగా, ఆయుర్వేద ఆధారిత ఆరోగ్య కార్యక్రమాలు, పోషకాహార కిట్ల పంపిణీ.

అందువల్ల అన్నపురెడ్డిపల్లి మండల మహిళలందరూ ఈ వైద్య శిబిరాలను తప్పక వినియోగించుకోవాలని ప్రాథమిక వైద్యురాలు ప్రియాంక తెలిపారు.

# పోలీసులకే సవాల్ విసురుతున్న విడిసిలు

**గ్రామాల్లో యదేచ్ఛగా బెల్ట్ షా పులు**

**బహిరంగంగా వేలం పాటలు**

**గ్రామాభివృద్ధి పేరిట రూ లక్ష లు వసూళ్లు**

**పొన్న ఎక్స్ రోడ్డు వద్ద షాపు రూ 10.36 లక్షలు**

**మారుమూల సిరిచెల్మ రూ 10 లక్షలు**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలో గ్రామాభి వృద్ధి కమిటీలు హద్దులు దా టు తున్నాయి. గ్రామాల్లో ఆధి పత్యం చెలాయిస్తునే ఉ న్నా యి. తాము చెప్పిందే వేదం అంటున్నాయి. వినకపోతే ఆటలు సాగ నివ్వమంటు న్నాయి. సమాంతర ప్రభుత్వా న్ని నడుపుతున్నాయి. గ్రామ పంచాయతీ పరిధిలో సర్పం చులు గత కొంత కాలం నుంచి లేకపోవడంవల్ల ఈ అభివృద్ధి కమిటీలు మరింత రెచ్చిపోతు న్నాయి. అనధికారికంగా ఏ ర్పాటు చేసుకున్న ఈ కమిటీ లు గ్రామానికి బాసులము మే మే అంటున్నాయి. తాము గీసిన గీత దాటితే ఇక అంతే సంగతి అంటున్నాయి.

గతం లో సర్పంచులు ఉన్న కాలంలో సైతం ఈ అభివృద్ధి కమిటీల ఆగడాలు మిన్నంటాయి. వాటి ని సర్పంచులు తట్టు కోలేకపో యారు. సర్పంచులు ఉ త్సాహ విగ్రహాలుగా ఉండిపోయారు. ఇక సర్పంచుల కాలం పూర్త యి ఏడాదికి పైగా గడుస్తున్న కొత్త ప్రభుత్వం ఇంకా గ్రామపం చాయతీలకు ఎన్నికలు నిర్వ హించడం



లేదు. అయితే ఇక గ్రామానికి తామే బాసుల మం టూ ఆ కమిటీలు విర్ర వీగుతు న్నాయి. ఆ కమిటీలకు అధికా రులు, పోలీసులు వత్తాసు ప లుకుతున్నట్లు ఆరోపణలు వె ల్లు వెత్తుతున్నాయి. ఈ కమి టీల ఆగడాలకు కళ్లెం వేసేం దు కు ఆదిలాబాద్ కు కొత్తగా వ చ్చిన జిల్లా ఎస్పీ మొదట్లో న డుంబిగించారు. వాటి ఆగడా లను కట్టడి చేసేందుకు కంక ణం కట్టుకున్నారు. గ్రామ అభి వృద్ధి కమిటీల పేరుతో వసూ ళ్లు చేయవద్దని వచ్చిన కొత్తలో ఎస్పీ హెచ్చరికలు జారీ చేశా రు. నిబంధనలు అతిక్రమించి న పలువురు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల పై కేసులు కూ డా నమోదు చేశారు. దీంతో అ నేక గ్రామాలలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్పీని అభినం దించారు. అయినప్పటికీ గ్రామ అ భివృద్ధి కమిటీల ఆగడాలు ఆ గడంలేదు. మళ్లీ గ్రామ అభి వృద్ధి కమిటీల ఆగడాలు పుం జు కుంటున్నాయి. ఈ మధ్య కాలంలో పోలీసులు వాటి పట్ల మౌన మైపోయారు. పోలీసుల మౌనం పట్ల పలు అను మానా లు వ్యక్తం అవుతున్నాయి. ఎ స్పీ వచ్చిన మొదట్లో స్థానిక పో లీసులు కూడా ఈ బెల్ట్ షా పు లు మద్యం సిట్టింగ్ లపై ఉక్కు పాదం మోపారు. స్థానిక పోలీ సులు ఆ బెల్ట్ షాపులు, మ ద్యం సిట్టింగ్ లపై నేడు చ ల్ల బడడం వల్ల ఇక గ్రామాభివృద్ధి కమిటీల ఆగడాలు మళ్లీ పె చ్చు మీరుతున్నాయి. పోలీసు ల హెచ్చరికలను ఏమాత్రం ఖా తరు చేయకుండా వారి పని వారు కానిచ్చుకు పోతున్నారు. గ్రామాల్లో మళ్లీ వసూళ్ల దందా కు తెర లేపుతున్నారు. వసూ ళ్లు చేస్తూనే ఉ న్నారు. గ్రామా ల్లో బహిరంగ వేలం పాటలు ని ర్వహిస్తునే ఉన్నారు. గ్రామ అ భివృద్ధి కమిటీల పేరుతో లక్ష లాది రూపాయలు వసూలు చేస్తునే ఉన్నారు. తాజాగా ఇ టీవలే ఇచ్చోడ మండలంలోని మారుమూల గిరిజన గ్రామం సిరిచెల్మ లో మద్యం బెల్ట్ షా పుకు వేలం పాటలు నిర్వహిం చారు. ఈ వేలం పాటలో వ్యా పారులు పోటా పోటీగా పాల్గొ న్నారు. చివరికి సిరిచెల్మ గ్రా మానికి చెందిన ఓ వ్యాపారి ఈ అక్రమ బెల్ట్ షాపును ఏకంగా రూ 10 లక్షలకు దక్కించుకు న్నారు. ఇదేవిధంగా సిరికొండ మండలం పొన్న ఎక్స్ రోడ్డు వ ద్ద పోటాపోటీగా జరిగిన వేలం పాటలో రూ 10.36 లక్షలకు ఓ వ్యాపారి దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో అక్రమ బెల్ట్ షాపు యజమాని ఈ మొత్తా న్ని గ్రామాభివృద్ధి కమిటీకి ఆ రు నెలల్లో చెల్లించాలని గ్రామ అభివృద్ధి కమిటీ నిర్ణయించిం ది. లేని యెడల సమయం దా టిందంటే మళ్ళీ ఆ షాపును ర ద్దుచేసి తిరిగి వేలం



వేస్తామని హెచ్చరించింది. వేలం పాటల్లో పోటాపోటీగా పాల్గొన్న వ్యాపా రులు ఈ అక్రమ బెల్ట్ షాపును దక్కించుకున్న వ్యాపారులు ఆ రు నెలల్లో తాము పాడిన అం త సొమ్ము డబ్బులు ఎక్కడి నుంచి తెచ్చేదబ్బా అని ఆలో చనలో పడ్డాయి. పోటాపోటీగా దక్కించుకున్న ఈ మద్యం వ్యాపారులు గ్రామాల్లో అత్యధిక ధరలకు విక్రయించేందుకు నిర్ణయించుకున్నారు అంతేకాదు కల్తీ మద్యం కూడా ఇందులో విక్రయించేందుకు సిద్ధమయ్యారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఈ వేలం పాటలో పాల్గొని గ్రామాభివృద్ధి కమిటీలకు లక్షలాది రూపాయ లు చెల్లిస్తున్న ఈ వ్యాపారులు కల్తీ మద్యం పెద్ద మొత్తంలో విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అంత సొమ్ము అందుతాయా లేదో అనే భయాందోళనలు వా రిలో నెలకొన్నాయి. అప్పు చే సి మొదటగా గ్రామాభివృద్ధి కమిటీలకు మూడు లక్షల రూ పాయల చొప్పున చెల్లించి నట్లు తెలుస్తోంది. మిగతా సొ మ్ము మొత్తం ఆరు నెలల లో పు పూర్తి చేయాలి. ఈ సొమ్మును సకాలంలో చెల్లించేందుకు ఈ అక్రమ బెల్ట్ షాపుల యజమానులు వక్ర మార్గాలను ఎంచుకున్నట్లు తె లుస్తోంది. గ్రామంలో కల్తీ, నకి లీ మద్యం విక్రయించి తాము టెండర్లు దక్కించుకున్న సొ మ్మును తప్పకుండా సకా లం లో చెల్లించాలని పట్టుదల తో వక్రమార్గాలలో వెళ్తున్నట్లు సమాచారం.

# రైతు పథకాలను ఒకే గొడుకు కిందకు తేవాలి

**మొదటిపేజీ తరువాయి..**

1960లో చేసిన విత్తన చట్టం ఇప్పటికీ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు ఈ అంశాన్ని ఎందుకు పున: పరిశీలించలేదని ప్రశ్నించారు. దానివల్ల విత్తన కంపెనీలు దగా, మోసం చేసిన రైతులు నష్టపోయిన ఏ మాత్రం వెసులుబాటు- లేదని తెలిపారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో నూతన విత్తన చట్టాన్ని, భారత రైతాంగానికి శ్రేయస్సు చేకూర్చే విధంగా అంగీకరించాలని సూచించారు. భారతదేశంలోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. పామాయిల్‌పై విధించిన ఇంపోర్ట్ ట్యాక్స్‌ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి సంబంధించి కేంద్రంలో అనేక స్కీంలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. తెలంగాణలో చేపట్టిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల విద్యుత్ ఏ రాష్ట్రంలో జరుగని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని వివరించారు. వీటిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేయకపోవడంతో భూసారం పడిపోతుందని తెలిపారు. ఫలితంగా యూరియాను సరిగా సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. ఇందువల్ల రైతన్నకి యూరియా కొరత వచ్చిందని చెప్పుకొచ్చారు. విదేశాల నుంచి యూరియా దిగుమతులపై కేంద్రప్రభుత్వం ఆధారపడిందని వెల్లడించారు. ఇక్కడ ఉన్న ఫ్యాక్టరీలు సైతం పనిచేయలేకపోయాయని అన్నారు. సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో దిగుబడి తగ్గుతుందనే అపోహతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేసి రేట్లు- తగ్గించాలని సూచించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అలాగే, యూరియా కొరతపై కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం కలిశారు. యూరియా కొరత అంశంలో సహాయం అందిస్తామని అనుప్రియ పటేల్ చెప్పారని అన్నారు. ఈ వారంలో 80,000 మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు ఇచ్చారని, మరో 40,000 వేల మెట్రిక్ టన్నులు ఇవ్వాలని కోరానని చెప్పారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈ ఖరీఫ్‌లో అవసరం ఉందని తెలిపారు. యూరియా ఇస్తే రబీకి కూడా తాము ఎ÷-లాన్ చేసుకోగలుగుతామని అన్నారు. రబీలో ఇచ్చిన ఎ÷-లాన్ సైతం అమలు అయ్యేలా చూడాలని కోరారు. ఈ వారంలో మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఇస్తామని అనుప్రియ పటేల్ హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# నేడు ప్రజాపాలన దినోత్సవం

**మొదటిపేజీ తరువాయి..**

అద్లూరి లక్ష్మణ్, కరీంనగర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వరరావు, మహబూబ్‌నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్‌బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహా తదితరులు జెండా ఎగురేయనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది.

# బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

**మొదటిపేజీ తరువాయి..**

పరిశీలించి తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కూడా మంత్రి తుమ్మల కలిశారు . కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు- చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు- చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారని అన్నారు.





ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలకు భూ సేకరణ పూర్తయిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీ-సీ ,బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ- కొత్తగూడెం లో ఏర్పాటు- చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటు-ందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బి÷-డ్డైన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు

# విమోచన కాదు.. విలీనమే

## సెప్టెంబర్ 17పై నారాయణ వివరణ

హైదరాబాద్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): సెప్టెంబరు 17 తెలంగాణ విలీన దినమేనని.. విముక్తి దినం కాదని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ స్పష్టం చేశారు. కానీ భాజపా వారు దీన్ని ముస్లింలపై సాధించిన విజయంగా చూపడానికి విముక్తి దినంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నారాయణ విలేకర్లతో మాట్లాడారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన తెలంగాణ సాయుధపోరాటంలో నాలుగున్నర వేల మంది చనిపోయారని చెప్పారు. కమ్యూనిస్టుల త్యాగాలను తక్కువచేసి చూపే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పటేల్‌ను ఉపయోగించుకొని కమ్యూనిస్టుల ఉద్యమాన్ని తక్కువగా చూపించే కుట్రను అమలుచేస్తున్నారని ధ్వజమెత్తారు. మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో సెప్టెంబరు 11న తెలంగాణ సాయుధపోరాటం ప్రారంభమైన తరుణంలో నిజాం నవాబు సెప్టెంబరు 17న విధిలేక కేంద్రానికి లొంగిపోయారని పేర్కొన్నారు. రాజీమార్గం ద్వారా ఆనాడు విలీనం జరిగిందన్నారు. అందుకే దాన్ని తాము విలీనదినంగానే ప్రకటిస్తున్నామని నారాయణ చెప్పారు. దీనిని చిలువలు పలువలుగా చేసి బిజెపి రాజకీయ లబ్ది కోసం పాకులాడుతోందన్నారు. కమ్యూనిస్టులు ఆనాడు చూపిన తెగువ మరువలేనిదన్నారు. భారత్‌లో నిజాం యూనియన్ విలీనం అయ్యిందన్నది వాస్తవమని నారాయణ అన్నారు.



# రాజకీయాలకు అతీతంగా డైరీని అభివృద్ధి చేసుకుందాం

## పరకాల ఇందిరా మహిళా డైరీ శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి

పరకాల, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి): పరకాల ఎమ్మెల్యే కార్యాలయంలో దామెర,



ఆత్మకూర్, నడికూడ, పరకాల మండలాల ఇందిరా మహిళా ప్రాథమిక సహకార పాల ఉత్పత్తిదారుల సంఘాల ఈ సి సభ్యుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళల భాగస్వామ్యంతో దామెరలో నూతనంగా నిజాయితీ, నిబద్ధత, మన పెట్టుబడి పేరుతో పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధికి కృషి చేయుటకు, కాల ఉ త్పత్తికి, డైరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని, ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గం ప్రజలందరూ భాగస్వాములు



కావాలని కోరారు.గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి, స్వయం సమృద్ధి పశు పోషకులకు న్యాయమైన ఆదాయం, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. డైరీ స్థాపన ద్వారా సహకార సంఘాలు ఏర్పాటు, శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేసుకోవడం మరియు విలువైన ప్రభుత్వ భూమిని దామెరలో 10 ఎకరాలు కేటాయింప చేసుకోవడం వంటి దశలను పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర, జిల్లా యంత్రాంగం మరియు ముల్కనూరు సహకార డైరీ వారి సహాయ సహకారాలతో మరియు పరకాల నియోజకవర్గంలోని 6 మండలాలను కలుపుకొని దామెరలో డైరీ ని స్థాపిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు అవకాశం కల్పిస్తే ఏ విధంగా అభివృద్ధి చెందవచ్చునో పాకాల మహిళా బ్యాంక్ నిదర్శనం అన్నారు. మహిళల సహకారం సమిష్టికిస్తూ పరకాల ఇందిరా మహిళా డైరీ ఉన్నత స్థాయిలో ఎదుగుతుందనే నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి



ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి పనుల పురోగతి పై సమీక్షించారు.నాణ్యత ప్రమాణాలు పాటించి, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఈ కళాశాల పూర్తి అయితే పరకాల మరియు పరిసర ప్రాంతాల విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సదుపాయాలు లభిస్తాయని అన్నారు.

# పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

**మొదటిపేజీ తరువాయి..**

కొన్నారని అభాండాలు వేస్తున్నారని వాపోయారు. రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత డబ్బే ఉంటే తమ పిల్లఉ ఉద్యోగాలు కొనుక్కోవాల్సిన ఖర్మ లేదన్నారు.

ఇటీవలి హైకోర్టు తీర్పు, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గ్రూప్-1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు కొందరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు.. 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు మీడియా సమావేశం నిర్వహించారు.అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు.గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయెుద్దని,. కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు చేసేవారు వాటిని నిరూపించాలన్నారు. అప్పులు చేసి, ఓ పూట తిని.. మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా మా పిల్లలను కష్టపడి చదివించాం. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు నిందలు వేస్తున్నారు. మాకు అంత స్థోమత లేదు. మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయెుద్దని వేడుకున్నారు. అంతటి స్థోమతే ఉంటే ఈ ఉద్యోగాల కోసం వెంపర్లాడమని అన్నారు. పోస్టులు కొన్నామన్న ప్రచారంతో మా పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. అవమానాలకు గురవుతున్నారని,పోస్టులు కొనుక్కున్నామన్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా మేం సిద్ధం అన్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయెుద్దు. అన్ని పార్టీల నేతలు సహకరించి మా బాధలు అర్థం చేసుకోవాలి. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలియ పరచాలని కోరారు. మా పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్-1 ర్యాంక్ సాధించారు. హైకోర్టు మాకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు. భర్త చనిపోతే ఓ పాఠశాలలో రూ.10వేల జీతానికి పనిచేస్తున్నా. రూ.30వేలు ఎప్పుడూ కళ్లతో చూడలేదు. రూ.3 కోట్లకు ఉద్యోగం కొన్నట్లు- నిరూపిస్తే నా మరణ శాసనం నేనే రాసుకుంటా. మా అబ్బాయికి అలాంటి ఉద్యోగం కూడా వద్దని 366వ ర్యాంకర్ తల్లి కన్నీటి పర్యంతమవుతూ చెప్పింది. ఎంతో కృషి పట్టుదలతో ర్యాంక్ సాధిస్తే.. కొంతమంది స్వార్థపరులు గ్రూప్-1ను రాజకీయం చేస్తున్నారు. ఓపిక, సహనంతో ఉన్నాం.. ఇప్పుడు చాలా బాధగా ఉంది. రూ.3కోట్లు- కాదు.. రూ.30లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ కూడా చూడలేదు. రాత్రీపగలు తేడా లేకుండా కూలి పనులు చేసుకుని చదివించాం. ఆధారాలతో ఆరోపణలు చేయండని 67వ ర్యాంకర్ తల్లి లలిత ఆవేదన చెందారు. రాజకీయ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లకు ఉద్యోగాలు కొన్నామని నిందలు వేస్తున్నారు. ఫలితాలు వచ్చాక కొత్తగా ఈ రాజకీయం చేస్తున్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయెుద్దని, 46వ ర్యాంకర్ తండ్రి ఆవేదన చెదారు. ఉద్యోగం అమ్మింది ఎవరు? కొన్నది ఎవరో ఆధారాలు చూపించాలి. నా కుమారుడికి గతంలో ఎస్సై ఉద్యోగం వస్తే గ్రూప్-1 కోసం చదివాడు. ఇప్పుడు ఇలా నిరాధార ఆరోపణలు చేయడమేంటని 60వ ర్యాంకర్ మహేశ్ తండ్రి వాపోయాడు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో తీరుగా తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

**మొదటిపేజీ తరువాయి..**

వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు



తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం.కొత్తగూడెం విమానాశ్రయం గురించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో చర్చించాం. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ పూర్తయిందని తెలిపాం. కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామిని కలిసి బయ్యారం స్టీల్ విషయంలో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

**మొదటిపేజీ తరువాయి..**

దళం మంగళవారం వెల్లడించింది. ఈ వరదల్లో చిక్కుకుపోయిన వారికి ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం సహాయక చర్యలు చేపట్టింది. ఇక ఉత్తరాఖండ్ జిల్లాలో వరదలు రావడంతో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని సమాచారం. దేవభూమి ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో సహా వంద మందికిపైగా ప్రజలను రెస్క్యూ దళం కాపాడింది. వర్షాల వల్ల సహస్త్రధార, మాల్ దేవతా, ముస్సోరీ ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు- విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ సిబ్బంది బృందాలుగా ఏర్పడి 300 - 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కాగా, ఈ వరదల వల్ల సహస్త్రధార, డెహ్రాడూన్‌లో కొత్త దకాణలు దెబ్బతిన్నాయి. ఈ వార్తవిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం డెహ్రాడూన్‌లో, సహస్త్రధార ప్రాంతాల్లో పర్యటించారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967